

తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

# జనంసాక్షి

www.janamsakshi.org

మెదక్ - మహబూబ్‌నగర్

సంగారెడ్డి | సిద్దిపేట

జోగులాంబ గద్వాల | వనపర్తి | నారాయణపేట | నాగర్ కర్నూల్

శుక్రవారం

05 సెప్టెంబర్ 2025

పేజీలు : 10



Follow :


# సాదా బైనామాలకు లైన్ క్లీయర్



- సాదా బైనామాలకు వీడిన గ్రహణం
- హైకోర్టు తీర్పుతో క్రమబద్ధీకరణకు మార్గం సుగమం
- ఐదున్నరేళ్ల రైతుల నిరీక్షణకు పడనున్న తెర
- త్వరలోనే అర్హులకు పట్టాదార్ పాస్‌బుక్‌లు
- భూభారతితో పరిష్కారానికి సర్కార్ ఫోకస్

**వనపర్తి,సెప్టెంబర్04 (జనంసాక్షి):** సాదా బైనామాల (సాదా కాగితాలపై అభూములను కొనుగోలు చేసి రాసుకున్న అన్ రిజిస్టర్డ్ డాక్యుమెంట్లు) క్రమబద్ధీకరణకు అడ్డంకులు తొలిగాయి. ఐదున్నరేళ్లుగా ఎదురుచూస్తున్న రైతుల నిరీక్షణకు తెరపడింది. గత బీఆర్ఎస్ ప్రభుత్వం 2020లో తీసుకువచ్చిన 112జీవో స్థానంలో కాంగ్రెస్ ప్రభుత్వం భూ భారతి చట్టం తీసుకరావటంతో పాటు సాదా బైనామాల పరిష్కారంపై విధివిదానాలను హైకోర్టుకు సమర్పించింది. దీంతో హైకోర్టు తన ముందు ఉన్న పిల్‌ను కొట్టివేసింది. ప్రభుత్వం సాదా బైనామాల దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించేందుకు ఏర్పాట్లు చేస్తోంది. హైకోర్టు గ్రీన్‌సిగ్నల్‌తో ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న సాదాబైనామాలకు మోక్షం కలుగుతుందనే ఆనందంలో అన్నదాతలు ఉన్నారు.

**ఐదున్నరేళ్ళుగా ముందుకు సాగని క్రమబద్ధీకరణ**

రైతులు ఎదుర్కొంటున్న సమస్యల్లో ప్రధానమైనది సాదాబైనామాలు. దీంతో గత బీఆర్ఎస్ ప్రభుత్వం సాదాబైనామాల సమస్య పరిష్కరించేందుకు 2016లో జీవో నెం.153ను తీసుకవచ్చింది. 2014 జూన్ 2వ తేదీకి ముందుగా సాదాబైనామాలతో భూములు కొనుగోలు చేసిన రైతుల నుంచి దరఖాస్తులు స్వీకరించి చట్టబద్ధత కల్పించాలని నిర్ణయించారు. 12 అక్టోబరు 2020లో కూడా జీవో నెంబరు 112ను జారీ చేసింది. మంత్రివర్గ ఉపసంఘాన్ని వేసిన సాదాబైనామాల ప్రక్రియ ముందుకు సాగలేదు. సాదాబైనామాల సమస్య పరిష్కారం కాకుండానే 29 అక్టోబరు 2020లో జీవో నెంబరు 112ద్వారా కొత్త పట్టాదారు పాస్ పుస్తకాల చట్టాన్ని తెచ్చింది. అయితే ఈ జీవోను సవాల్ చేస్తూ నిర్మల్‌కు చెందిన షిండే దేవిదాస్ హైకోర్టులో పిల్ దాఖాలు చేశారు. దీనిపై విచారణ జరిపిన హైకోర్టు జీవో అమలును నిలిపివేస్తూ 2020 నవంబరు 11న మధ్యంతర స్టే ఉత్తర్వులు జారీ చేసింది.దీంతో సుమారు ఐదున్నరేళ్ళపాటు సాదా కాగితాలు రాసుకొని కొనుగోలు చేసిన భూముల క్రమబద్ధీకరణ ముందుకు సాగలేదు.

**ధరణితో కలుగని ప్రయోజనం**

బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకు వచ్చిన ధరణి చట్టం వల్ల సాదా బైనామాల దరఖాస్తుదారులకు ప్రయోజనం కలుగలేదు. భూములను తామే దున్నుతున్నా యాజమాన్యపు హక్కులు రాలేదు. రైతాంగం భూ హక్కుల కోసం కార్యాలయాల చుట్టు తిరుగుతున్న సమస్యలు పరిష్కారం కావటం లేదు. 2020లో గత బీఆర్ఎస్ ప్రభుత్వం రైతులకు భూ హక్కులను కల్పించే పట్టాదారు పాసు పుస్తకాల చట్టం-1971ని రద్దు చేసి కొత్తగా పాసుపుస్తకాల చట్టం-2020 ధరణిని తీసుకవచ్చింది. అయితే కొత్త చట్టం ద్వారా రైతు సమస్యలను పరిష్కరించేందుకు గత ప్రభుత్వం రెవెన్యూ మిగతా 9లో..



# ఆడపిల్లల చదువుతోనే సమాజాభివృద్ధి

**జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్**



**మక్తల్, సెప్టెంబర్ 04 (జనంసాక్షి)** ఆడపిల్లలు చదివితే కుటుంబంతోపాటు సమాజం అభివృద్ధి చెందుతుందని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ తెలిపారు. గురువారం మక్తల్‌లోని కస్తూర్బా గాంధీ పాఠశాల, బాలికల గురుకుల పాఠశాలలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల నిర్వహణ రికార్డులు స్టాక్ రూమ్ వంటగది మరుగుదొడ్లు తదితర వాటిని జిల్లా కలెక్టర్ పరిశీలించారు. వంట గదిని, పరిసరాల పరి శుభ్రత నాణ్యమైన కూరగాయలు వాడాలన్నారు. అలాగే వంట సామాగ్రి స్టాక్ రూమ్ పరిశీలించి ప్రతిరోజు పరిశుభ్రమైన వంటను తయారుచేసి కమిటీ పరిశీలించాకే విద్యార్థినులకు వడ్డించాలన్నారు. మెనూ బోర్డును పరిశీలించారు. పాఠశాలలో బోధనా విషయంలో ఉపాధ్యాయులు సబ్జెక్టు వైస్ గా విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యాబోధన చేయాలన్నారు. గత ఏడాది పదవ తరగతి ఫలితాల కంటే ఈసారి ఇంకా ఎక్కువ శాతం ఫలితాలు వచ్చేలా కృషి చేయాలన్నారు. ప్రభుత్వం ఆడపిల్లల చదువుకు అధిక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ప్రభుత్వం కల్పించిన వసతి సదుపాయాలను ప్రతి విద్యార్థిని సద్వినియోగం చేసుకొని ఉన్నత చదువులు చదవాలని, భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగాలని కలెక్టర్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ సతీష్ కుమార్, మున్సిపల్ కమిషనర్ శ్రీ రాములు, పాఠశాలల ప్రత్యేక అధికారి, అధికారులు పాల్గొన్నారు.



# రెవెన్యూ సదస్సులలో పెండింగ్ దరఖాస్తుల పరిష్కారంకు చర్యలు తీసుకోవాలి

**జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి**

**మహబూబ్ నగర్ బ్యూరో సెప్టెంబర్ 4 (జనం సాక్షి):** రెవెన్యూ సదస్సులలో పెండింగ్ దరఖాస్తులను పరిష్కారంకు చర్యలు తీసుకోవాలని తహశీల్దార్‌లను జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి ఆదేశించారు. గురువారం నాడు కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో తహశీల్దార్‌లతో ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడారు. రెవెన్యూ సదస్సులు, భూభారతిలో వచ్చిన అప్లికేషన్లను త్వరి తగతిన పూర్తయ్యేలా చూడాలని, రిజెక్ట్ అయిన అప్లికేషన్లు, పరిష్కరించిన అప్లికేషన్లు, పెండింగ్లో ఉన్న అప్లికేషన్ల వివరాలను మండలాల వారీగా జిల్లా కలెక్టర్ సంబంధిత మండల తహశీల్దార్ లను అడిగి తెలుసుకున్నారు. ఏ ఒక్క అప్లికేషన్‌ను పెండింగ్‌లో పెట్టకుండా వెంటనే పూర్తి చేయాలని తహశీల్దార్‌లను కలెక్టర్ ఆదేశించారు. మూసాపేట మండలంలో నిర్మాణం పూర్తి చేసిన ఇందిరమ్మ ఇండ్లను ప్రారంభోత్సవానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని గృహ నిర్మాణ, రెవెన్యూ అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, రెవెన్యూ అదనపు కలెక్టర్ ఏ.నరసింహ రెడ్డి, ఆర్.డి.ఓ. నవీన్, డి.ఆర్.డి.ఓ. నరసింహులు, హౌసింగ్ పిడి భాస్కర్, తహసీల్దార్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.




# వినాయక నిమజ్జనానికి సర్వం సిద్ధం



**కలెక్టర్ రాహుల్ రాజ్**

**మెదక్ జిల్లా బ్యూరో, సెప్టెంబర్ 4 (జనం సాక్షి):** గణేష్ నిమజ్జనానికి సర్వం సిద్ధం చేసినట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ స్పష్టం చేశారు. గురువారం కలెక్టర్ మెదక్ మండలం కొమటూరు చెరువు వద్ద మెదక్ ఆర్డీవో రమాదేవి, తాసిల్దార్ లక్ష్మణ్ బాబు, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డితో కలిసి నిమజ్జనం ఏర్పాట్లు పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గణేష్ నిమజ్జనానికి. సర్వం సిద్ధం చేసినట్లు 192 అధిక సంఖ్యలో గణేష్ విగ్రహాల నిమజ్జనం జరగనుండటంతో, 30 మంది గజ ఈత గాళ్లు, 30 మంది శానిటేషన్ వర్కర్స్ రెండు విడతలగా విధులు మిగతా 4లో..

# చేపల వ్యాపారులకు అన్ని విధాలుగా అండగా ఉంటా

**ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి**



**జడ్చర్ల, సెప్టెంబర్ 4 (జనం సాక్షి):** నియోజిక వర్గ కేంద్రంలోని చేపల వ్యాపారులకు అన్ని విధాలుగా అండగా ఉంటానని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి పేర్కొన్నారు. జడ్చర్ల కేంద్రంలో చేపల వ్యాపారుల కోసం ప్రత్యేకంగా నిర్మిస్తున్న చేపల మార్కెట్ భవనం నిర్మాణానికి గురువారం ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి శంకుస్థాపన, భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి మాట్లాడుతూ జడ్చర్లలో చేపల మార్కెట్ లేక పోవడంతో వ్యాపారులు, వినియోగదారులు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని గుర్తు చేశారు. చేపల వ్యాపారులకు సదుపాయాలు కల్పించి, ప్రజలకు శుభ్రమైన, ఆధునిక సదుపాయాలతో చేపలు అందుబాటులో ఉండేలా ఈ మార్కెట్ భవనం నిర్మాణం చేపట్టామని తెలిపారు.

## రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయునిగా రాజగోపాల్పేట పాలిటెక్నిక్ లెక్చరర్ రామకృష్ణ

**నంగునూరు, సెప్టెంబరు 4 (జనం సాక్షి)**



సిద్ధిపేట జిల్లా నంగునూరు మండలం రాజగోపాలపేటలోని సిద్ధిపేట ప్రభుత్వ పాలిటెక్నిక్‌లో సీనియర్ ఉపన్యాసకుడు (లెక్చరర్) వి.రామకృష్ణ రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు ఎంపికయ్యారు. రాజగోపాలపేట పాలిటెక్నిక్‌లో కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగంలో వి. రామకృష్ణ సీనియర్ లెక్చరర్‌గా పనిచేస్తున్నా రు. ఉస్మానియా విశ్వవిద్యాలయంలో కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్‌లో ఎంటెక్ చదివిన రామకృష్ణ 2012 మే 12వ తేదీన సిరిసిల్లలోని ఎస్ఆర్ఆర్ఎస్ ప్రభుత్వ పాలిటెక్నిక్‌లో కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగంలో లెక్చరర్‌గా ఉద్యోగంలో చేరారు. వరంగల్‌లోని ప్రభుత్వ పాలిటెక్నిక్‌కు బదిలీపై వెళ్లిన ఆయన అక్కడ ఆగస్టు 2024 వరకు పనిచేశారు. లెక్చరర్‌గా పనిచేస్తూనే జైపూర్ లోని యూనివర్సిటీ ఆఫ్ టెక్నాలజీలో పి.హెచ్ డి. చేశారు. ఆగస్టు 2024లో పదోన్నతి పొంది రాజగోపాలపేటలోని సిద్ధిపేట ప్రభుత్వ పాలిటెక్నిక్‌లో సీనియర్ ఉపన్యాసకుడిగా విధుల్లో చేరారు. పాలిటెక్నిక్ లో సీనియర్ ఉపన్యాసకుడిగా పనిచేస్తూనే కంప్యూటర్ సైన్స్‌లో "ఎన్హాన్సింగ్ ద క్వాలిటీ ఫర్ డిస్ట్రిబ్యూటెడ్ క్లౌడ్ స్టోరేజ్ సిస్టం యూజింగ్ బ్లాక్ చైన్ బేస్డ్ ఫీచర్ సెలక్షన్ మెథడ్స్" అనే సిద్ధాంత వ్యాసానికి జైపూర్‌లోని యూనివర్సిటీ ఆఫ్ టెక్నాలజీ రామకృష్ణకు పిహెచ్‌డి పట్టా అందించింది. డాక్టరేట్ పట్టాను పొందిన రామకృష్ణ తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కేరళ రాష్ట్రాలలోని పాలిటెక్నిక్ డిప్లమా విద్యార్థుల కోసం 15 పాఠ్య పుస్తకాలను రూపొందించారు. మొత్తం 20 సంవత్సరాల తన సర్వీసులో ఇప్పటివరకు పాలిటెక్నిక్ విద్యార్థులకు 18 సంవత్సరాల పాటు కంప్యూటర్ సైన్స్ బోధించడమే కాక, రెండేళ్లు కంప్యూటర్ పరిశ్రమకు తన సేవలను అందించారు. రామకృష్ణ సేవలను గుర్తించిన రాష్ట్ర సాంకేతిక విద్యాశాఖ రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు ప్రభుత్వానికి ప్రతిపాదించింది. రాష్ట్ర సాంకేతిక విద్యాశాఖ ప్రతిపాదనలను పరిశీలించిన రాష్ట్ర ప్రభుత్వం రామకృష్ణను రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు ఎంపిక చేసింది. రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు ఎంపికైన రామకృష్ణను రాజగోపాలపేట పాలిటెక్నిక్ ప్రధాన ఆచార్యుడు అలుగోజు గోవర్ధన్, ఉపన్యాసకులు అభినవ్, షెహబాజ్, రాజు పాతూరి శ్రీనివాసరెడ్డి, రాజేష్, కమాల్ అహ్మద్, రాజమౌళి, కవిత, జ్యోతి, శ్రీనివాస్ తదితరులు అభినందించారు.

## మానసిక వికలాంగులకు చేయూతనందించడం అదృష్టం

**- అభయ జ్యోతి విద్యార్థులకు 35 వేల చేయూత**

**- స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా స్టాఫ్ యూనియన్ ప్రధాన కార్యదర్శి శాండిల్య**

**సిద్దిపేట బ్యూరో,సెప్టెంబర్ 4 (జనంసాక్షి)**

మానసిక వికలాంగ విద్యార్థులకు చేయూతనందించే అవకాశం రావడం మహాభాగ్యం అని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా స్టాఫ్ యూనియన్ ప్రధాన కార్యదర్శి శాండిల్య అన్నారు. గురువారం లయన్స్ భవన్ లో నిర్వహిస్తున్న అభయ జ్యోతి మనోవికాస కేంద్రం విద్యార్థులకు 35 వేల విలువ గల స్కూల్ బ్యాగులు, స్టీల్ ప్లేట్లు, నోట్ బుక్స్, స్టేషనరీ ల పాటు ఒక నెలకు సరిపడా భోజనం సరుకులను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిద్దిపేట లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మానసిక వికలాంగుల కేంద్రం నిర్వహించడం అభినందనీయమన్నారు. మాజీ సైనికుల నుండి సేకరించిన విరాళాలతో ప్రతి యేట వ్యవస్థాపక అధ్యక్షుడు స్వర్గీయ తారకనాథ్ వర్ధంతి సందర్భంగా సేవా కార్యక్రమాలు చేపట్టినట్టు వివరించారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు యూనియన్ ప్రతినిధులు బాలమురళీకృష్ణ, రామకృష్ణ, యాదయ్య, నరసింహ చారి, లయన్స్ ప్రతినిధులు గంప రమేష్, కొమురవెల్లి శేఖర్, మంతపూరి నారాయణ, జోజి, నిర్మలా రాణి తదితరులు పాల్గొన్నారు.



## స్మశాన వాటికకు దారి చూపండి..





**అమరచింత సెప్టెంబర్ 4 (జనం సాక్షి)**

తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం వనపర్తి జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శి ఎస్. అజయ్ మేకల ఆంజనేయులు, మండల అధ్యక్షులు పి. శంకర్ డిమాండ్ చేశారు. గురువారం నాడు అమరచింత మండలంలోని సింగంపేట గ్రామం లో సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన సర్వేలో వివిధ ప్రజా సమస్యలు వెలుగులోకి వచ్చాయని వారు తెలిపారు. గ్రామంలో ఎవరైనా చనిపోతే ట్రాక్టర్ గాని మరే వాహనము పెళ్ళెందుకు రహదారి లేక నానా అవస్థలు పడుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే కరెంటు పోల్లు స్మశాన వాటికకు కిందికి వేలాడడంతో షార్ట్ సర్క్యూట్ వచ్చే ప్రమాదం ఉందని వారు అన్నారు. 500 రూపాయల కే సిలిండర్ అన్న రాష్ట్ర ప్రభుత్వం సబ్సిడీలు అందడం లేదని విమర్శిం చారు. గ్రామంలో చాలా మందికి రైతుల రుణ మాఫీ వర్తించలేదని వివరించారు. పావలా వడ్డీకే మహిళా సంఘాలకు రుణాలు అనేవి ప్రచారానికి పరి మితం తప్ప ఏ మహిళా సంఘానికి పావలా వడ్డీ రుణాలు అంది లేదని తెలిపారు. గ్యాస్ ఏజెన్సీలు గ్రామంలోకి రాకుండా ఆయా మండల కేంద్రాలకు వెళ్లి తీసుకునే పరిస్థితి దాపురిం చిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అయి నప్పటికీ కూడా ఎంఆర్పి కంటే కూడా అధికంగా 100రూపాయలు అదనంగా గ్యాస్ ఏజెన్సీలు తీసుకోవడం సరికాదని నేరుగా గ్యాస్ ఏజెన్సీలు గ్రామాలకు వచ్చి సిలిండర్లను సరాపరచేయాలనీ. డిమాండ్ చేశారు. గ్రామంలో భూమిలేని కుటుంబాలు ఉన్నప్పటికీ ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం కింద 12000 నగదురాని కుటుంబాలు ఉన్నాయని తెలిపారు. అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు ఉపాధి హామీ పనిచేసిన కూలీలకు బకాయిలను చెల్లించాలని కోరారు. అలాగే సింగంపేట బీటీ రోడ్డునుంచి గ్రామం లోకి. గ్రామం నుండి అడవి ఆంజనేయుని దేవాలయం నుంచి మూలమల్ల బిటి ప్రధాన రహదారికి రోడ్లు వేయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సత్యన్న ఆంజనేయులు పార్వతమ్మ శాంతమ్మ కథలన్నా యువకర్ణ అంజమ్మ తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టులు మెగా హెల్త్ క్యాంపు సద్వినియోగం చేసుకోండి



**నాగర్ కర్నూల్, సెప్టెంబర్ 4 (జనంసాక్షి):**

నాగర్ కర్నూల్ సమాజం కోసం అనునిత్యం పాటు పడుతున్న జర్న లిస్టులు వారి కుటుంబ సభ్యులకు ఆరోగ్య పరిరక్షణ కోసం యశోద ఆసు పత్రి వారి సంపూర్ణ సహకారంతో తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (ఐజేయు) ఆధ్వర్యంలో ఈనెల 10న నిర్వహించబోయే ఉచిత మెగా హెల్త్ క్యాంపును జర్నలిస్టు కుటుంబాలందరూ యూనియన్లకు అతీతంగా సద్వినియోగం చేసుకోవాలని నాగర్ కర్నూల్ జిల్లా టియు డబ్ల్యూజే (ఐజేయు) జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పి.విజయ్ కుమార్, సురేష్ కుమార్ విజ్ఞప్తి చేశారు. గురువారం జిల్లా కేంద్రంలోని సాయి గార్డెన్స్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ప్రభు త్వాలకు ప్రజలకు వారదులుగా పనిచేస్తున్న జర్నలిస్టులు ఉరుకుల పరుగుల నిత్య జీవితంలో వారి ఆరోగ్యాలను పరిరక్షించుకోవాల్సిన బాధ్యత ఉందని గుర్తించి టియుడబ్ల్యూజే ఐజేయు రాష్ట్ర కమిటీ ఉచితంగా మెగా హెల్త్ క్యాంప్‌ను నిర్వహించాలని తలపెట్టినట్లు తెలిపారు. అందుకు యశోద ఆసుపత్రి మలక్ పేట బ్రాంచ్ వారిచే రక్త, మూత్ర పరీక్షలు, గుండె పరీక్షలు, ఈసిజీ, టుడిఈకో, ఎముకల్లోని కాల్షియం (బిఎండి) వంటి వాటికి ఉచితంగా టెస్టులు జరిపి గైనకాలజిస్ట్ స్త్రీల వైద్య నిపుణులు, జనరల్ మెడిసిన్, గుండె సంబంధిత వైద్యులు, న్యూరాలజీ, ఎముకల వైద్య నిపుణులతో ఉచిత మందులు ఉచిత వైద్యం అందించనున్నట్లు తెలిపారు. జిల్లా కేంద్రంలోని సాయి గార్డెన్స్ లో ఉదయం 9 గంటలకు ప్రారంభం అవుతుందని ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు రాష్ట్ర మంత్రులు, రాష్ట్ర కమిటీ ముఖ్యులు హాజరుకానున్నట్లు పేర్కొన్నారు. ఈ మెగా హెల్త్ క్యాంపును యూనియన్లకు అతీతంగా జిల్లాలోని జర్నలిస్టు కుటుంబాలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మరిన్ని వివరాలకు టియూడబ్ల్యూజే ఐజేయు పట్టణ అధ్యక్షులు బొడ్డుపల్లి మల్లేష్ (9704575988) ను సంప్రదించాలని కోరారు. వారితోపాటు రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు శ్యామ్, ఎలక్ట్రానిక్ మీడియా విభాగం అధ్యక్షులు వెంకటస్వామి, తాలూకా అధ్యక్షులు సందు యాదగిరి, పట్టణ అధ్యక్షులు బొడ్డుపల్లి మల్లేష్ ఉన్నారు.



## సమసమాజ నిర్మాణం పునాదులు ఉపాధ్యాయులు

**పిఆర్‌టియు జిల్లా అధ్యక్షుడు వై.జనార్ధన్ రెడ్డి**

**కృష్ణ, (జనం సాక్షి):**

సమసమాజం పునాదులు ఉపాధ్యాయులని పిఆర్ టియు జిల్లా అధ్యక్షుడు వై.జనార్ధన్ రెడ్డి అన్నారు. కృష్ణ మండలం ముడుమాల్, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో గురువారం జాతీయ ఉపాధ్యాయ దినోత్స వాన్ని పురస్కరించుకొని ఏర్పాటు చేసిన కార్య క్రమానికి ముఖ్య అతిథులుగా పీఆర్టియు టియస్ నారాయణ పేట జిల్లా అధ్యక్షులు వై జనార్ధన్ రెడ్డి, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ జయమ్మ, ప్రధానోపాధ్యాయులు దండు శేఖర్,ఉపాధ్యాయులు, విద్యార్థులు హా జరయ్యారు. పీఆర్టియు టియస్ నారాయణ పేట జిల్లా అధ్యక్షులు జనార్ధన్ రెడ్డి సర్వే పల్లి రాధాకృష్ణన్ చిత్ర పటానికి పూల మాల వేసి ఘనంగా నివాళి అర్పించారు. ఈ సందర్భ ంగా జనార్ధన్ రెడ్డి, ఎచ్ఎం. దండు శేఖర్ మాట్లాడుతూ సమాజంలో ఉపాధ్యాయ వృత్తి ఏంతో గౌరవ ప్రదమైన స్థానంలో ఉంద న్నారు. ఉపాధ్యాయులంతా విద్యార్థులకు చక్కగా బోధించి, సమసమాజ నిర్మాతలుగా తీర్చిదిద్దాలని పేర్కొ న్నారు. తరగతి గది నాలుగు గోడల మధ్య దేశ భవిష్యత్తు ఆధారపడి ఉంటుందని మన మంతా అంకిత భావంతో పనిచేస్తూ ఉత్తమ పౌరులను తయారు చేసే గురుతర బాధ్యత మనదే అని తెలియజేశారు.అందుకే దేశ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమైనది అని పేర్కొన్నారు. జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా పాఠశాల ఉపాధ్యా య బృందానికి, అథితులకు శాలువా, బహుమతితో ఘనంగా సన్మానించారు. విద్యార్థులకు మిఠాయిలు పంపిణీ చేసి మధ్యాహ్న భోజనంలో చికెన్ బిర్యానీ అందజెశారు. అదేవిధంగా ఈ శుభ సందర్భాన్ని పురస్కరించుకుని విద్యార్థులకు రెండవ జత స్కూల్ యూనిఫాం, నోటు పుస్త కాలు పంపిణీ చేశారు..ఈ కార్య క్రమంలో ఉపాధ్యాయులు భారతి,రవి కుమార్,ఆస్మా నిషాత్, జ్యోతి, వాలంటీర్ శిరీష, సర్వీస్ పర్సన్స్ సోఫీ,శివమ్మ,మధ్యాహ్న భోజన సిబ్బంది నర్స మ్మ,సురేఖ,హాఫీజా,గ్రామ ప్రజలు హన్మంతు, విజయ్ మోహన్ రెడ్డి, వై కృష్ణయ్య, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేపై అసత్య ఆరోపణలు చేస్తే సహించేదిలేదు

**కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు వెంకటయ్య గౌడ్**



**ఊర్కొండ సెప్టెంబర్ 04, (జనం సాక్షి)** జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై తప్పుడు ఆరోపణలు చేస్తే సహించేది లేదని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు వెంకటయ్య గౌడ్ బిజెపి నాయకులను హెచ్చరించారు. గురువారం మండలంలో బీటీ రోడ్ల నిర్మాణం చేపట్టాలని చేసిన పాదయాత్ర ముగింపు సభలో ముఖ్యమంత్రి , ఎమ్మెల్యే పై అవాకులు చేవాకులు పేల్చడం బిజెపి నాయకులకు సరైనది కాదని అన్నారు.

మాదారం రాచాల పల్లి మధ్యన ఉన్నటువంటి మట్టి రోడ్డును గత పది సంవత్సరాలు మీరు బీఆర్ఎస్ పార్టీలో ముఖ్య నాయకుడుగా ఉండి పట్టించుకోకపోగా, నేడు పార్టీ మారినంత మాత్రాన అభివృద్ధి జ్ఞాపకం వచ్చిందా అంటూ విమర్శించారు. ఏది ఏమైనా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే మండలానికి 12 కోట్ల బీటీ రోడ్లను మంజూరు చేయించిన ఘనత ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి కి దక్కుతుందని, గత పది సంవత్సరాలు మాజీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి ముఖ్య అనుచరుడిగా ఉంటూ అభివృద్ధిని కూడా అడ్డుకున్న సందర్భాలు చాలా ఉన్నాయని,రాచాలపల్లి రోడ్డును వర్గ పోరులో భాగంగా అడ్డుకున్నది మీరు కాదా అని ప్రశ్నించారు. బీఆర్ఎస్ పార్టీలో వర్గ పోరు చేస్తూ బీఆర్ఎస్ పార్టీని కనుమరుగు చేసి నేడు కాంగ్రెస్ పై విమర్శలు చేయడం సమంజసం కాదని. ప్రధానంగా మీరు రాజకీయంగా లబ్ధి చేకూరే పనులు చేసుకోవాలంటే ముందుగా మీరు మీ పార్టీలో మీ స్థానాన్ని పదిలం చేసుకొని తర్వాత రాజకీయం చేయాలని, మీ స్థానం పదిలం చేసుకోవడానికి ఎమ్మెల్యేను, ముఖ్యమంత్రిని విమర్శించడపై చూస్తూ ఊరుకునేది లేదని హెచ్చరించారు. ఈ సమావేశంలో డిసిసి ఉపాధ్యక్షుడు తిరుపతిరెడ్డి, పబ్బతి ఆంజనేయ స్వామి పాలకమండలి చైర్మన్ సత్యనారాయణ రెడ్డి, పిఎసిఎస్ మాజీ చైర్మన్ శ్యాంసుందర్ రెడ్డి ,ఆలయ కమిటీ సభ్యులు బంగారయ్య, పట్టణాధ్యక్షుడు అరిఫ్, నాయకులు నాగరాజు, అంజన్ రెడ్డి, సాయి రెడ్డి తదితరులు ఉన్నారు.

# బాధిత కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే



**వనపర్తి బ్యూరో సెప్టెంబర్ 4 జనంసాక్షి :** వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి గురువారం వనపర్తి మండలం చిమనగుంటపల్లి గ్రామానికి చెందిన పలు బాధిత కుటుంబాలను పరామర్శించారు. గ్రామానికి చెందిన కొత్త ప్రతాపరెడ్డి, టీచర్ సుధాకర్ రెడ్డి తండ్రి కేశవరెడ్డి గత రెండు రోజుల క్రితం మృతి చెందాడు విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే గ్రామంలోని వారి నివాసానికి వెళ్లి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. కేశవరెడ్డి మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం అదే గ్రామానికి చెందిన పీరయ్య సతీమణి చంద్రమ్మ గత రెండు రోజుల క్రితం మృతి చెందడంతో వారి కుటుంబ సభ్యులను సైతం ఎమ్మెల్యే పరామర్శించి విషయాన్ని అడిగి తెలుసుకున్నారు.పుట్టిన ప్రతి మనిషి మృతి చెందక తప్పదని కాకపోతే కొందరు ముందుగా కొందరు ఆలస్యంగా మృతి చెందుతారని ఆ కుటుంబ సభ్యులను ఓదార్చారు,అనంతరం ఈరోజే (గురువారం) మృతిచెందిన గూపని కొండయ్య మృత దేహానికి పూలమాలలు వేసి ఎమ్మెల్యే నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కొండయ్య మృతి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. మృతుడు కొండయ్య గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్నాడని ఈ క్రమంలో గురువారం ఉదయం మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. కార్యక్రమంలో వనపర్తి వ్యవ సాయ మార్కెట్ యార్డ్ అధ్యక్షులు శ్రీనివాసులు, వనపర్తి మాజీ ఎంపీపీ శంకర్ నాయక్, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త లక్కాకుల సతీష్, ఎస్ ఎల్ఎన్ రమేష్, యాపర్ల రాంరెడ్డి, గ్రామ నాయకులు నరేందర్ రెడ్డి, ఉమల్ల రాములు గ్రామ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మతమార్పిడులను అడ్డుకున్న హిందూ ధార్మిక సంఘాలు



**మక్తల్, సెప్టెంబర్ 04 (జనంసాక్షి)** మక్తల్ పట్టణంలోని మారుతి నగర్, కేశవ్ నగర్‌లో మాతర్పిడులకు పాల్పడుతున్న వారిని విశ్వహిందూ పరిషత్ బజరంగ్ దళ్ హిందూ ధార్మిక సంస్థలు అడ్డుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సర్వ మతాలు సమానంగా భావించే మన భారత దేశంలో ఒక మతం గొప్పదని ఒక మతం తక్కువ అని ప్రబోధించే వారిని అడ్డుకొని పోలీస్ స్టేషన్ లో వారిపైన కఠినమైన చర్యలు తీసుకోవాలని ఎస్సైకి కోరారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్, బజరంగ్ దళ్, హిందూ ధార్మిక సంస్థలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.




## జాతి నిర్మాతలు ఉపాధ్యాయులు :

- ఎచ్ ఎం. తిమ్మన్న




**మాగనూర్ (జనం సాక్షి):** విద్యా బుద్ధులు నేర్పే ఉపాధ్యాయులు జాతి నిర్మా తలు అని ప్రధానోపాధ్యా యుడు ఇ.తిమ్మన్న అన్నారు. గురువారం కొల్పూర్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల రేపటి జాతీయ ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరిం చుకొని ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుల తిమ్మన్న,టీచర్స్ నిహారిక, విద్యార్థులు ఘనంగా జరుపుకున్నారు. డా.సర్వేపల్లి రాధాకృష్ణ చిత్ర పటం కు పూలమాలు వేసి ఘనంగా నివాళులు అర్పిం చ్చారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు తిమ్మన్న మాట్లాడుతూ సమాజంలో ఉపాధ్యాయ వృత్తి ఏంతో గౌరవ ప్రదమైన స్థానంలో ఉందన్నారు. ఉపాధ్యాయులను విద్యార్థులు సన్మానం చేశారు. తదనంతరం విద్యార్థులకు మిఠాయిలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యా యులు, విద్యార్థులు, పాఠ శాల సిబ్బంది పాల్గొన్నారు.



# శ్రీకృష్ణ విగ్రహానికి ఎన్నారై వెండి కిరీటం వితరణ

**వనపర్తి బ్యూరో సెప్టెంబర్ 4 జనంసాక్షి** వనపర్తి జిల్లా, కొత్తకోట మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన శ్రీకృష్ణ దేవాలయంలో ప్రతిష్టించిన శ్రీకృష్ణ విగ్రహానికి ఎన్నారై పెండెం వెంకటేష్ యాదవ్ (రాజనగరం గ్రామం) లక్ష రూపాయల విలువగల వెండి కిరీటాన్ని విరాళంగా అందజేశారు. జిల్లా గొర్రెల కాపరుల సహకార సంఘం యూనియన్ చైర్మన్ కురుమూర్తి యాదవ్ కుమారుడైన వెంకటేష్ యాదవ్, తన సోదరుడు పెండెం రమేష్ యాదవ్ తో కలిసి ఆలయ కమిటీ సభ్యులకు కిరీటాన్ని అందజేశారు.లండన్‌లో నివసిస్తున్న వెంకటేష్ యాదవ్, దేవాలయ ధ్వజస్తంభ ప్రతిష్ట సందర్భంగా ఆలయానికి వెండి కిరీటం సమర్పిస్తానని ఇచ్చిన మాటను నిలబెట్టుకోవడంతో కమిటీ సభ్యులు ఘనంగా అభినందించారు. ఈ సందర్భంగా ఆలయ పురోహితులు వేదమంత్రాలతో ప్రత్యేక పూజలు నిర్వహించి, దాత కుటుంబానికి ఆశీర్వచనాలు అందించారు. అనంతరం ఆలయ కమిటీ తరపున పురోహితులకు, కమిటీ సభ్యులకు కిరీటాన్ని అందజేశారు.కార్యక్రమంలో కమిటీ సభ్యులు చిన్న తిమ్మన యాదవ్, బాలకొండ యాదవ్, సత్యం యాదవ్, వనపర్తి కౌన్సిలర్ నాగన్న యాదవ్, మన్యేం యాదవ్, బజార్ యాదవ్, శంకర్ యాదవ్, అలాగే రాజనగరం గ్రామానికి చెందిన కౌన్సిలర్ గోపాల్ యాదవ్, మల్లేష్ యాదవ్, బాలరాజు యాదవ్, కమ్మరి గోపి, కట్టం బాలస్వామి, చింతకుంట రమేష్, బండి చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## సర్వేపల్లి రాధాకృష్ణన్ విగ్రహ ఆవిష్కరణ

**గట్టు, సెప్టెంబర్ 4(జనం సాక్షి)** గట్టు మండలం మాచర్ల గ్రామంలో జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలోసర్వేపల్లి రాధాకృష్ణన్ విగ్రహ ఆవిష్కరణ చేశానేజ ముఖ్య అతిథిగా మాజీ జెడ్పిటిసి బాసుశ్యామల హాజరుకావడం జరిగింది. అనంతరం కార్యక్రమంలో ఉపాధ్యాయులు బాసు శ్యామలని శాలువతో ఘనంగా సత్కరించారు. ఇట్టి సభ వేదికపై సరస్వతి మాత, డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్, డా”బాబాసాహెబ్ అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులకు, ఉపాధ్యాయులకు ముందస్తు ఉపాధ్యాయ దినోత్సవం శుభాకాంక్షలు తెలిపారు. భారతదేశానికి రాష్ట్రపతిగా పనిచేసిన భారతీయరాజకీయవేత్త,తత్వవేత్త,రాజనీతిజ్ఞుడు రాధాకృష్ణన్ అని బాసు శ్యామల కొనియాడారు. విద్యార్థులకు మధ్యాహ్న భోజనం తనే స్వయంగా వడ్డించి నాణ్యమైన భోజనం అందుతుందో లేదో తెలుసుకొని విద్యార్థి విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని పాఠశాల ఉపాధ్యాయ సిబ్బందికిసూచించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నారాయణ రెడ్డి,నూర్ పాషా,బాసు గోపాల్, ఎస్.కృష్ణ,సామేల ఏసన్న, రజిని బాబు, కంగారు, తిమ్మప్ప వీరేష్,నరసింహులు,పార్టీనాయకులు, ఉపాధ్యాయులు, విద్యార్థి, విద్యార్థినీలు, తదితరులు పాల్గొన్నారు.













## పరిచయం లేని వ్యక్తుల దగ్గర ఫోన్లు కొనరాదు

**- ఎస్ఐపి గురు స్వామి**

**తాడూర్ సెప్టెంబర్ 04 (జనంసాక్షి).**
పరిచయం లేని వ్యక్తుల దగ్గర సెకండ్ హ్యాండ్ మొబైల్ ఫోన్లను కొనుగోలు చేయరాదని ఎస్ఐపి గురుస్వామి అన్నారు. మహబూబ్నగర్ కు చెందిన శ్రీకాంత్, రాజశేఖర్ పది రోజుల క్రితం సిరిసవాడ గ్రామంలో తమ రెండు ఫోన్లు దొంగతనానికి గురయ్యాయని తాడూర్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగిందని తెలిపారు. ఫిర్యాదు అనంతరం పది రోజుల కాల వ్యవధిలోనే సిఈఐఆర్ పోర్టల్ ద్వారా ఐఎంఐ నెంబర్ ట్రేస్ చేసి రెండు మొబైల్ లను రికవరీ చేసి పోలీస్ స్టేషన్లో బాధితులకు అప్పో చెప్పడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్సై గురు స్వామి మాట్లాడుతూ అజ్ఞాత వ్యక్తుల దగ్గర ఎవరు కూడా సెకండ్ హ్యాండ్ మొబైల్స్ కొనవద్దని, ఎక్కడో ఒక దగ్గర మొబైల్ ఫోన్స్ దొంగతనం చేసి అమాయకులకు మాయ మాటలు చెప్పి అమ్ముతారని, అలాంటి వ్యక్తుల దగ్గర ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా ఉండాలని, మీకు తెలియని వ్యక్తి మొబైల్ ఫోన్ అమ్ముతున్నాడని సందేహం ఉంటే పోలీసులకు తెలియజేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రైటర్ శ్రీనివాసులు బాధితులు తదితరులు పాల్గొన్నారు.

## వినాయక నిమజ్జనానికి సర్వం సిద్ధం

నిర్వహించే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. గణేష్ విగ్రహాల ఊరేగింపులో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ బందోబస్త్ ఏర్పాటు చేయాలన్నారు. నిమజ్జన కార్యక్రమం సజావుగా, సురక్షితంగా జరిగేలా చూడాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.. ప్రజల సౌకర్యం, రహదారి రవాణా, భద్రతా చర్యలపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. శానిటేషన్ విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ను ఆదేశించారు. కార్యక్రమంలో అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గల్లంతైన దంపతులు శవాలు లభ్యం

**మల్దకల్ సెప్టెంబర్ 4 (జనంసాక్షి)**
జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలం తాటికుంట గ్రామానికి చెందిన బోయ రాముడు,సంధ్య దంపతులుచేపల వేటకు వెళ్లిన గల్లంతయ్యారు. గురువారం ఉదయం దంపతుల శవాలు రిజర్వాయరలో తేలడంతో శవాలను గద్వాల ప్రభుత్వ ఆసుపత్రికి పోస్టుమార్టం కోసం తరలించారు.పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. స్థానిక నాయకులు మధుసూదన్ రెడ్డి, రామచంద్రారెడ్డితోపాటు గద్వాల్ నియోజకవర్గ నాయకులు బలిగెర హనుమంతు నాయుడు,శేఖర్ నాయుడు,కరెంట్ రాములు,కుటుంబ సభ్యులను పరామర్శించారు.శవాలను పోస్టుమార్టం అనంతరం స్వగ్రామానికి వాహనంలో తరలించారు. బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని వారు కోరారు. తాటికుంట రిజర్వాయర్లో ఇదివరకే ఐదు మంది చేపలు వేటకు వెళ్లి మరణించారని వారికి ఎలాంటి శిక్షణ గాని లైసెన్స్ గాని లేనందున వారి కుటుంబాలకు ప్రభుత్వం పనులు ఆదుకోవడానికి వీలు లేకుండా పోయిందన్నారు. మత్స్య శాఖ అధికారులు ప్రభుత్వ నిబంధనల ప్రకారం చేపలు పట్టే వారికి తగిన శిక్షణ లైసెన్స్ ఇచ్చి వారికి చేపలు పట్టేందుకు తగు పరికరాలు అందజేయాలని కోరారు.





# లంబాడీలను ఎస్టీల నుండి తొలగించాలనడం రాజ్యాంగ వ్యతిరేకం

### గిరిజన సేవా సంఘం

**వనపర్తి బ్యూరో సెప్టెంబర్ 4 జనంసాక్షి**
కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులుగా ఉంటూ లంబాడీలను ఎస్టీ జాబితా నుండి తొలగించాలనే వైఖరి తీసుకున్న సోయం బాబురావు, ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావుల తీరుపై కాంగ్రెస్ పార్టీ స్పష్టమైన వైఖరి ప్రకటించాలని గిరిజన సేవా సంఘం వనపర్తి జిల్లా అధ్యక్షులు చంద్రు నాయక్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిజెపి సహకారంతో సోయం బాబురావు లంబాడీలకు వ్యతిరేకంగా ఢిల్లీలో పెద్ద సభ నిర్వహించి రెచ్చగొట్టే ప్రసంగాలు చేశారన్నారు. లంబాడీలను ఎస్టీ జాబితా నుండి తొలగించాలని సుప్రీం కోర్టులో కేసు వేశామనే పేరుతో సోషల్ మీడియాలో అవాస్తవాలు మాట్లాడుతూ,విద్వేషాలను రెచ్చగొడుతూ ఘర్షణ సృష్టించే వారిపట్ల రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఓటు బ్యాంకు రాజకీయాల కొరకు



బిజెపి, కాంగ్రెస్ పార్టీల మాయలో గిరిజనులు పడోద్దని విజ్ఞప్తి చేస్తూ ఈ సందర్భంగా ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గిరిజన ఉద్యోగుల సంఘం అధ్యక్షులు అర్జున్ నాయక్, సేవా సంఘం ఉపాధ్యక్షులు, నారాయణ నాయక్ నారాయణ నాయక్, నాయకులు జాత్రు నాయక్, మాజీ జెడ్పిటిసి ధర్మానాయక్, రాంబాబు నాయక్, శివ నాయక్, మత్రు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## సిసి కెమెరాల నిఘా నీడలో గణేష్ శోభయాత్ర

**- జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్**





**నారాయణపేట జిల్లా బ్యూరో (జనం సాక్షి)**
నారాయణపేట లోగణేశ్ నిమర్జనమునకు పకడ్బందీ చర్యలను చేపట్టా మని, పూర్తిస్థాయిలో బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందని సాంకేతికంగా సీసీ కెమెరాలు నిఘా నీడలో శోభయాత్ర నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఎస్పి యోగేష్ గౌతం తెలిపారు. అందరూ ప్రశాంత నిమర్జన మునకు ప్రజలు సహకరించాలని కోరారు. నారాయణ పేట జిల్లా పరిధిలో మొత్తం 1495 గణేష్ విగ్రహాలు ఏర్పాటు చేయడం జరిగిందని, ఇప్పటివరకు జిల్లా పరిధిలో 350 విగ్రహాలు నిమజ్జనం చేయడం జరిగిందని అన్నారు. పోలీసుల సూచనలకు అనుగుణముగా నిర్వాహ కులు, ఉత్సవ కమిటీ సభ్యు లు నడుచుకొని ప్రశాంత ముగా నిమర్జనం పూర్తి అయ్యేలా సహాయ సహకా రాలు అందించాలని కోరారు. శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని డీజేలను నిషేధించడం జరిగిందని ఎస్పీ తెలిపారు. గురువారం జిల్లా ఎస్పీ కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ లోని సీసీ కెమెరా లను ఎస్పీ పరిశీలించారు. జిల్లా కేంద్రంలోని గణేష్ మార్గ్ నుండి కొండారెడ్డి పల్లి చెరువు వరకు సిసి కెమెరాలు ఏర్పా టు చేయడం జరిగిందని తెలిపారు. చట్టానికి విరుద్ధంగా ఎవరైనా ప్రవర్తించిన వారి పై కఠిన చర్యలు తీసు కుంటామని హెచ్చరించారు.వినాయక నిమజ్జనాన్ని శాంతియుతంగా, సామర స్యంగా జరుపుకోవాలని అందుకు ప్రజలు పూర్తిగా పోలీసు వారికి సహకారం అందించాలని ఎస్పీ కోరారు.

## జీఎస్టీ మదింపుతో పేదలకు పెద్ద ఊరట

**- బిజెపి రాష్ట్ర సీనియర్ నేత నాగురావు నామాజీ**



**నారాయణపేట జిల్లా ప్రతినిధి (జనం సాక్షి):**
కేంద్ర ప్రభుత్వం, జీఎస్టీ మండలి కమిటీ తీసుకువచ్చిన మదింపుతో దేశంలో పేదలు,మధ్య తరగతి ప్రజలు, రైతులకు పెద్ద ఊరట లభించిందనీ బిజెపి రాష్ట్ర సీనియర్ నేత రాష్ట్ర క్రమశిక్షణ సంఘం సభ్యులు నాగురావు నామాజీ అన్నారు. గురువారం నారాయణపేట తన కార్యాలయంలో బిజెపి జిల్లా మాజీ అధ్యక్షుడు పగుడాకుల శ్రీనివాసులుతో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ నిర్ణయంతో అట్టడుగు ప్రజలకు లాభం చేకూరుతుందని అంత్యోదయ పాలనకు పునాదులు పటిష్టం అయ్యాయని అన్నారు. ఇక నుంచి జీఎస్టీ లో 5 శాతం,18 శాతం స్లాబులే ఉంటాయని 12,28 స్లాబులు మాయం అవుతాయని అన్నారు. ఈ మార్పుతో నిత్యావసరాలు ఉత్పత్తులపై 12 శాతం జీఎస్టీ ఇక నుంచి 5 శాతానికి తగ్గించడం జరిగిందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం నిర్ణయంతో చిరు వ్యాపారులు,చిన్న పరిశ్రమ వారు హర్షం వ్యక్తం చేస్తున్నారనీ అన్నారు. ఓట్ చోర్ అంటూ తిరుగుతున్న కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ వైఖరి దొంగే దొంగ అన్నట్లుగా ఉందని నాగురావు నామాజీ విమర్శించారు.

# వీడ్కోలు సమావేశంలో మాజీ ఎంపీపీ విజయ్ కుమార్

**గట్టు, సెప్టెంబర్ 4 (జనం సాక్షి)**
గట్టు మండల కేంద్రంలో మండల మహిళా సమాఖ్య కార్యాలయంలో వీడ్కోలు సమావేశం నిర్వహించారు. సమావేశంలో మాజీ ఎంపీపీ జె.విజయ్ కుమార్ మాట్లాడుతూ గట్టు మండల కేంద్రంలో ఐకెపిలో గత పది సంవత్సరాల నుండి సీసీలుగా పనిచేస్తూ ఇన్చార్జి ఏపిఎంగా వ్యవహరిస్తున్న జయకర్ సీసీలు రామకృష్ణ సుదర్శన్ గట్టునుండి వివిధ మండలాలకు బదిలీపై వెళ్లిపోయిన సందర్భంలో వారికి సేవలు అందించినట్లు మీరు ఎక్కడ ఉన్నా మహిళా సం ఘాలకు ప్రజలకు మంచి సేవలు అందించాలని కోరుతున్నామన్నారు. అదేవిధంగా వచ్చేవారు కూడా ఇదే వర వాడిని కొన సాగించాలనీ





అన్నారు. అదేవిధంగా గుర్తిస్తూ మాట్లాడి తర్వాత వారిని శాలువా పూలమాలతో సన్మానించి ఇప్పటి వరకు ఈ గట్టు మండలంలో దాదాపు పది సంవ త్సరాలు నుండి చాలా మంచి సేవలు అందిం చినట్లు మీరు ఎక్కడ ఉన్నా మహిళా సంఘాలకు ప్రజలకు మంచి సేవలు అందించాలని కోరుతున్నాం అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీడి శ్రీనివాసులు,ఎంపీడీవో చెన్నయ్య మండలం మహిళా సమాఖ్య అధ్యక్షురా లు వెంకటేశ్వరి, కార్యదర్శి అక్షర, మహేశ్వరమ్మ కోశాధికారి ఐకెపి సీసీలు దేవదాస్, జ్యోతి, శివకుమార్, గ్రామ సంఘాల అధ్యక్షులు సిబ్బంది పాల్గొన్నారు.





# గణపతికి ప్రత్యేక పూజలు

**ఎస్ఎవైఎఫ్ యూత్ స్కూల్ ఏరియా ఆధ్వర్యంలో**

**కృష్ణ, సెప్టెంబర్ 4 (జనం సాక్షి):** కృష్ణ మండలం గుడేబల్లూర్ గ్రామంలోనీ ఎస్–ఎవైఎఫ్ యూత్ స్కూల్ ఏరియా ఆధ్వర్యంలో గురువారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు గణపతికి నిర్వాహకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతర మహా అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. పాఠశాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ఎంపీపీఎస్, ఎమ్ఎమ్‌హెచ్ఎస్ స్కూల్, విద్యార్థులు ప్రత్యేకంగా పాల్గొని పాఠశాల ప్రాంగణంలో వారికి అన్నదానం చేసి గణనాథుడికి ఆశీస్సులు పిల్లలకు పెద్దలకు అందరికీ ఉండాలని కోరుకుంటు గుడేబల్లూర్ గ్రామ ప్రజలకు అన్నదానం వితరణ చేశారు. ఈ సందర్భంగా పార్టీలకు కులాలకు, మతాలకు, అతీతంగా భక్తులు, మహిళలు, మండలంలోని పలు గ్రామాలు చెందిన ప్రజలు పెద్ద ఎత్తున హాజరయ్యారు. గణపతికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అన్న దానంలో పాల్గొని భోజనం చేసి భక్తిని చాటుకున్నారు. దాదాపు వెయ్యి మంది భక్తులు పాల్గొన్నారు. 600 మంది విద్యార్థులు పాల్గొన్నారు. గణపతి ఉత్సవ సమితి కార్యకర్తలు మాట్లాడుతూ గత 10 సంవత్సరాల నుండి గణపతి నవరాత్రులు చేయడం జరిగిందన్నారు. అలాగే గణనాథుడికి కృపతో ప్రజలందరూ సుఖశాంతులతో, ఆయురారోగ్యాలతో, రైతులు పాడిపంటలతో, వర్ధిల్లాలని కోరుకున్నట్లు తెలిపారు. గణపతి చాలా మహిళలు గణపయ్య కోరిన కోరికలు నేరవేర్చుతారని అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఎవైఎఫ్ యూత్ కమిటీ సభ్యులు, పంతికి చిన్నయ్య, కొంకలు వెంకటేష్, ఈడిగ భీమన్న గౌడ్,కోంకల్ అంజనేయులు, కసం గారి గురు శాంతప్ప, గిరిని రవి, కే రవీంద్ర, బి పరుశురాం, సి నరసింహ, ఎం తిమ్మప్ప, కే అనిల్, ప్రవీణ్, కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు ప్రజాప్రతినిధులు, ఈ క్రమం కార్యక్రమానికి విజయవంతం చేసినందుకు సభ్యులందరికీ ధన్యవాదాలు తెలిపారు.

**గణపతి పూజలో మాజీ జడ్పీటీసీ**



**గట్టు, సెప్టెంబర్ 4 (జనం సాక్షి) :** గట్టు మండల కేంద్రంలో గురువారం ఏర్పాటు చేసిన గణనాథుడిని పూజా కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి బాసు శ్యామల పాల్గొని ప్రత్యేక పూజలు, పనిర్వహించి,తీర్థప్రసాదాలు, స్వీకరించి స్వామివారి ఆశీస్సులను తీసుకున్నారు. అనంతరం పూజకార్యక్రమం నిర్వహించిన కమిటీ సభ్యులు ఆమెను శాలువతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎస్.రాము నాయుడు, వెంకటేష్,రాయపురం వీరేష్,కంగారు, రజిని, బాబు ఈరన్న,వెంకటేష్, తిమ్మప్ప,రాముడు నరసింహులు, తిమ్మప్పరమేష్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**వేలంలో భారీ ధర పలికిన నిడిజంత వినాయకుడి లడ్డు**

**కొత్తపల్లి సెప్టెంబర్ 4 (జనం సాక్షి) :** కొత్తపల్లి మండలం నిడిజింత గ్రామానికి చెందిన వినాయకుడి లడ్డు వేలంలో రూ.50 వేల ధర పలికింది. వినాయక నిమజ్జనాన్ని పురస్క రించుకొని నిడిజింత గ్రామంలో హను మాన్ ఫ్రెండ్స్ ఆధ్వర్యంలో వినాయకుని లడ్డు వేలంపాటలో 50వేల రూపాయలకు అదే గ్రామానికి చెందిన చెన్నూరు చంద్రశేఖర్ రెడ్డి కైవసం చేసుకున్నారు. వినాయకుడి ఆపిల్ పండును వేలంపాటలో అదే గ్రామానికి చెందిన జి తిరుపతిరెడ్డి 15 వేలకు తీసుకున్నారు. హనుమాన్ ఫ్రెండ్స్ ఆధ్వర్యంలో వినాయకుడి లడ్డూ వేలం పాట 1999 నుండి జరుగుతుంది. 1999లో మొట్టమొదటిసారి వినాయకుడి లడ్డూను అదే గ్రామానికి చెందిన ఈడిగి లలిత 100 రూపాయలకు చేజిక్కించుకుకోగా ఇప్పుడు ఆ లడ్డు 50 వేలకు పెరిగింది. 1999 నుండి ఇప్పటివరకు హనుమాన్ ఫ్రెండ్స్ వేలంపాటలో వచ్చిన డబ్బులు 22 లక్షల జమ చేసినట్లు చెప్పారు. ఈ డబ్బుతో గ్రామంలో గుడి నిర్మిస్తామని చెప్పారు.



**శంకర్ గంజ్ వినాయకుడిని దర్శించుకున్న ఎమ్మెల్యే**

**వనపర్తి బ్యూరో సెప్టెంబర్ 4 జనంసాక్షి :** వనపర్తి పట్టణంలోని శంకర్ గంజ్ శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో ప్రతిష్ఠించిన గణపతిని గురువారం వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. నవరాత్రుల్లో భాగంగా ఆలయంలో ప్రత్యేకంగా అలంకరించి ప్రతిష్ఠించిన వినాయకుడిని దర్శించుకోవడం ఆనందంగా ఉందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వనపర్తి వ్యవసాయ మార్కెట్ యార్డ్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, స్థానిక మాజీ కౌన్సిలర్ బ్రహ్మం చారి, ఎస్ఎల్ఎన్ రమేష్, ఆలయ నిర్వాహకులు దాచ లక్ష్మీనారాయణ దాచ శివకుమార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**హైవిట టీ పొడి పంపిణీలో**

**- టీయుడబ్ల్యూజే జిల్లా అధ్యక్షులు మాధవరావు**

**వనపర్తి టౌన్ సెప్టెంబర్ 4 (జనంసాక్షి) :** వనపర్తి జిల్లా కేంద్రంలోని లక్ష్మీ నరసింహస్వామి మందిరంలో ఏర్పాటు చేసిన గణపతి విగ్రహం దర్శించుకోవడానికి వచ్చిన భక్తులకు తెలంగాణ స్టేట్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఐజేయు వనపర్తి జిల్లా అధ్యక్షులు డి.మాధవరావు ఉచితంగా టీ పొడిని పంపిణీ చేశారు. (హైవిట టీ పొడి) కంపెనీ ప్రమోషన్ నిమిత్తం ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మాధవరావు మాట్లాడుతూ కంపెనీ టీ పొడిని ఈ విఘ్నేశ్వరుడి సన్నిధిలో ప్రారంభించడం చాలా మంచి శుభ పరిణామం అని అన్నారు. ఉదయం మేలుకున్నప్పటినుంచి ఏదో ఒక టీ తాగే అలవాటు ప్రతి ఒక్కరిలో ఉంటుందని న్యాచురల్‌గా తయారుచేసిన ఈటీ పొడిని అందరూ ఆస్వాది స్తారని తెలిపారు. టీవీ5 రిపోర్టర్ గోపాల్, వార్త జిల్లా స్టాఫ్ రిపోర్టర్ బెక్కరి విజయ్, వార్త రూరల్ రిపోర్టర్ లగిశెట్టి ప్రవీణ్ కుమార్, కాలనివాసులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

**మహేశ్వరి సమాజ్ వినాయకుడికి ఎమ్మెల్యే పూజలు**

**నారాయణపేట జిల్లా బ్యూరో (జనం సాక్షి):** సరాఫ్ బజార్ బాలాజీ మందిరంలో మహేశ్వరి సమాజ్ ఆధ్వర్యంలో ప్రతిష్ఠించిన వినాయకుడితో పాటు బాలాజీ మందిర్‌లో ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్ణిక రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మహేశ్వరి సమాజ్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యేను పూల మాల శాలువ తలపాగతో ఘనంగా సత్కరించారు. మార్కెట్ కమిటీ చేర్మెన్ సదా శివా రెడ్డి లయన్స్ క్లబ్ అధ్యక్షురాలు సరిత హరి నారాయణ్ బట్టడ్ ఆర్టివో మెంబర్ పోషల్ రాజేష్ పాస్ట్ గవర్నర్ హరి నారాయణ్ బట్టడ్ మాజీ జిల్లా కాంగ్రెస్ నాయకులు మనోహర్ ప్రసాద్ గౌడ్ మార్కెట్ చేర్మెన్ సరాఫ్ నాగరాజు కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు సలీమ్, శ్రీనివాస్ లాహోటి పాల్గొన్నారు.

మండపాల వద్ద అన్నదానం చేయడం నా అదృష్టం









**యువ నాయకులు కొండ శ్రీనివాస్ గుప్తా**

**కొడిపల్లి సెప్టెంబర్ 4, (జనంసాక్షి)** ఃప్రతి ఒక్కరు భక్తి మార్గంతో నడిస్తే ప్రశాంతత చేకూరుతుందని కాంగ్రెస్ నాయకులు శ్రీనివాస్ గుప్తా పేర్కొన్నారు. మండల కేంద్రమైన కౌడిపల్లి లోని చత్రపతి శివాజీ యూత్ గణేష్ మండపం వద్ద అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. కాంగ్రెస్ నాయకులు శ్రీనివాస్ గుప్తా ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రతి ఏటా గణేష్ మండపాల వద్ద అన్నదాన కార్యక్రమాలు నిర్వహించటంతో పాటు ప్రతి ఒక్కరు వారం రోజులపాటు నియమ నిష్ఠలతో ఉండి ఎంతో భక్తిగా కొలుస్తారని దీంతోపాటు ప్రతి ఒక్కరిలో భక్తితో మానసిక ప్రశాంతత వస్తుందన్నారు. తొమ్మిది రోజులపాటు ఒక్కో రోజు ఒక్కో పూజ అందుకునే గణపయ్య ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని, ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా సుఖశాంతులతో సుభిక్షంగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కృష్ణ గౌడ్, వెంకటేష్ గుప్తా, లక్ష్మణ్, మక్బూల్, చత్రపతి శివాజీ యూత్ గణేష్ మండప సభ్యులు తదితరులు పాల్గొన్నారు.





## మృతుని కుటుంబానికి ఆర్థికసాయం

**నంగునూరు, సెప్టెంబర్ 4(జనం సాక్షి)**
నంగునూర్ మండలంలోని ఘనపూర్ గ్రామానికి చెందిన ఆర్.ఎం.పి సత్యం బుధవారం రోజు అనారోగ్యంతో మృతి చెందడం జరిగింది. విషయం తెలుసుకున్న మాజీ రాష్ట్ర ఆయిల్ ఫామ్ రైతు వెల్ఫేర్ సొసైటీ ఉపాధ్యక్షులు ఎడ్ల సోమిరెడ్డి మాజీ మంత్రివర్యులు ఎమ్మెల్యే హరీష్ రావు కి తెలుపగా తక్షణమే స్పందించి కుటుంబానికి 10000 రూ.ఆర్థిక సహాయాన్ని కుటుంబానికి అందజేసి కుటుంబాన్ని పరామర్శించారుఈ పరామర్శ కార్యక్రమంలో నంగునూరు పిఎసిఎస్ చైర్మన్ కోల రమేష్ గౌడ్. నాయకులు బేదురు తిరుపతి, లక్ష్మారెడ్డి, పరశురాములగౌడ్,ఘనపూర్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ముంపుకు గురైన పంటల పరిశీలన



**చిలప్ చేడ్,04సెప్టెంబర్ జనంసాక్షి :**
భారీ వర్షాలతో ముంపుకు గురైన పంటల పరిశీలన చేసిన ఏఈవో అనిత మండలంలోని అజ్జమర్రి బండ పోతుగల్ గ్రామ శివారులో గత వారం రోజులుగా మంజీరా నదిలో అధిక నీటి ప్రవాహంతో అజ్జమర్రి బండపోతుల్ గ్రామాలలో సుమారుగా 124 ఎకరాల వరి పంట ముంపుకు గురైనట్లు ఇప్పటివరకు పరిశీలన చేసి రికార్డ్ చేయడం జరిగిందని ఏఈవో అనిత తెలియజేశారు. మంజీర పరివాహక ప్రాంతం కావడంతో నీటి ప్రవాహం ఇంకా కొనసాగుతుందని నీటిమట్టం పూర్తిగా తగ్గిన తర్వాత ముంపుకు గురై నష్టపోయిన పంటల వివరాలను పూర్తిస్థాయిలో సేకరిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈవో అనిత ఇరు గ్రామాల రైతులు ఉన్నారు .

## వీధి కుక్కలకు వ్యాక్సినేషన్

**- తూప్రాన్ మున్సిపల్ కమిషనర్ గణేష్ రెడ్డి**

**తూప్రాన్ సెప్టెంబర్ 4 (జనం సాక్షి):**
:తూప్రాన్ పురపాలక సంఘ పరిధిలో వీధి కుక్కల బెడద నుండి కాపాడడానికి వీధి కుక్కలకు వ్యాక్సినేషన్ చేసినట్లు తూప్రాన్ మున్సిపల్ కమిషనర్ గణేష్ రెడ్డి తెలిపారు. తూప్రాన్ పట్టణ ప్రజలకు ఉపశమనం కలిగించే 100 రోజుల ప్రత్యేక పారిశుద్ధ్య కార్యాచరణలో భాగంగా గురువారం నాడు పురపాలక సంఘ కార్యా లయం యందు గౌరవ మున్సిపల్ కమిషనర్ పాతురి గణేష్ రెడ్డి ఆధ్వర్యంలో బ్లూ కాస్ హైదరాబాద్ వారిచే ఇంట్లో పెంచుకునే కుక్కలకు మరియు వీధిలో తిరిగే కుక్కలకు మున్సిపాలిటీ పరిధిలోని అన్ని వార్డులలో 3 ప్రత్యేక వాహనాలతో కలియ తిరుగుతూ స్టెరిలైజ్ కానీ కుక్కలను పట్టుకొని ఎబిసి సెంటర్‌కి తరలిం చడం జరుగుతుంది. స్టెరిలైజ్ అయిన కుక్కలకి పెంపుడు కుక్కలకి యాంటీ రేబిస్ వ్యాక్సినేషన్ వేసినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో వెటర్నరీ డాక్టర్ లక్ష్మి, బ్లూ క్రాస్ షెల్టర్ డైరెక్టర్ కుమారి, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ఉపాధ్యాయ వృత్తికే వన్నె తెచ్చిన సర్వేపల్లి

### నేడు జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం

**సంగారెడ్డి ప్రతినిధి, సెప్టెంబర్ 4 (జనం సాక్షి):** ఉపాధ్యాయ వృత్తి అన్ని వృత్తుల్లో కెల్లా ఎంతో పవిత్రమైంది. సమాజంలో గురు స్థానం విశిష్ట మైంది. కాగా మనిషిలోని అజ్ఞానమనే చీకటిని తొలగించి విజ్ఞాన జ్యోతిని వెలిగించేవాడే నిజమైన గురువు. అందుకే మన పెద్దలు గురువును బ్రహ్మ, విష్ణు, మహేశ్వరులతో పోల్చారు. విద్యార్థుల్లోని చెడు ధోరణులను అరికట్టి వారిని మంచి పౌరు లుగా తీర్చిదిద్దడంలో గురువు పాత్ర అత్యంత కీల కమైంది. అందుకే ఉపాధ్యాయ వృత్తి అమోఘం, అద్వితీయం. అందుకే జన్మ నిచ్చినందుకు తల్లిదండ్రులకు అలాగే విద్యను, వివేకాన్ని ప్రసాదించినందుకు గురువుకు ఋణపడి ఉంటానని ప్రముఖ గ్రీకు తత్వవేత్త సోక్రటీస్ ఒక సందర్భంలో పేర్కొన్నారు. ఉపాధ్యాయుడిగా జీవితాన్ని ప్రారంభించి భారత దేశంలోని అత్యున్నత రాష్ట్రపతి పదవిని అలంకరించిన మహా మనీషి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ తత్వవేత్తగా భారతీయా ఖ్యాతిని ఖండాంతరాలకు వ్యాపింపజేసిన మహోన్నత మూర్తి. ఆయన దేశానికి, ముఖ్యంగా విద్యా రంగానికి చేసిన సేవలకు గుర్తింపుగా భారత ప్రభుత్వం ?మహనీ యుని జన్మదినమైన సెప్టెంబర్ 5 ను ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించింది. కాగా సర్వేపల్లి రాధాకృష్ణన్ 1888 సెప్టెంబర్ 5వ తేదీన నాటి చిత్తూరు జిల్లాలోని తిరుత్తణి గ్రామంలో (ప్రస్తుతం తమిళ నాడులో ఉంది) జన్మించారు. తండ్రి వీరాస్వామయ్య ఒక జమీందారీలో తహశీల్దార్గా పనిచేసేవారు. కాగా ఆయన ప్రాథమిక, మాధ్యమిక విద్యను తిరుత్తణిలోనూ, ఎఫ్.ఎ. నెల్లూరులో పూర్తి చేసి మద్రాసు క్రైస్తవ కళాశాల నుండి తత్వ శాస్త్రంలో ఎం.ఎ. పట్టాను పొందారు. విద్యార్థి దశ లో ఆయన చేసే ఉపన్యాసాలు అందరినీ అలరించేవి. తర్వాత 1909లో మద్రాసులోని ప్రెసిడెన్సీ కళాశాలలో తత్వ శాస్త్ర అధ్యాపకుడుగా చేరారు. ఆ సంవత్సరమే వీరికి శివ కావమ్మతో వివాహం జరిగింది.” ఈ కాలంలో వీరు రచించిన వేదాంతమున నీతి శాస్త్రం అను గ్రంథం ప్రముఖుల ప్రశంసలు పొంది నాటి ఎం.ఎ. విద్యార్థులకు పాఠ్య గ్రంథంగా నిర్ణయించ బడింది. కాగా రాధాకృష్ణన్ 1918 లో మైసూరు మహారాజా ఆహ్వానం మేరకు అక్కడ కొత్తగా ఏర్పడిన విశ్వవిద్యాలయానికి ఫిలాసఫి ప్రొఫెసర్



వెళ్లారు. ఆయన ఇక్కడ మూడు సంవత్సరాల పాటు పని చేశారు. ఆ కాలంలో ఈయన రచించిన ఫిలాసఫి ఆఫ్ రవీంద్రనాథ్ ఠాగూర్, రోల్ ఆఫ్ రిలీజియన్ ఇన్ కాంటెంపరరి ఫిలాసఫి అనే రెండు పుస్తకాలు రచయితగా ఆయనకు ఎనలేని ఖ్యాతిని తెచ్చిపెట్టాయి. రాధాకృష్ణన్ రచించిన ముఖ్యమైన ఉపనిషత్తులు, ఈస్ట్ అండ్ వెస్ట్ సంరిఫ్లెక్షన్, రికవరి ఆఫ్ లైఫ్ మొదలగు గ్రంథాలు రచనా రంగంలో సాటి లేని మేటి స్థానాన్ని ఆర్జించి పెట్టాయి. 1946వ సంవత్స రంలో ఏర్పడిన భారత రాజ్యాంగ పరిషత్కు డాక్టర్ రాధాకృష్ణన్ సభ్యులైనారు. కాగా 1949లో ఆయన జీవితం గొప్ప మలుపు తిరిగింది. ఇంగ్లాండ్ లోని ఆక్స్ఫర్డ్ విశ్వవిద్యాల యంలో రాధాకృష్ణన్ ప్రాగేశ మత, నీతి శాస్త్రాల్లో వ్యవహరిస్తూనే నాటి భారత ప్రధాని నెహ్రూ కోరిక మేరకు రష్యా రాజధాని మాస్కోలో భారత విజిటింగ్ ప్రొఫెసర్గా రాయబారి పదవిని స్వీకరి ంచారు. ఆరునెలలు ఆక్స్ఫర్డ్ యూనివర్సిటీలో ప్రొఫెసర్గా, మరో ఆరునెలలు మాస్కోలో భారత రాయబారిగా బాధ్యతలు నిర్వహించే విధంగా నెహ్రూ, రాధాకృష్ణన్ల మధ్య ఏకాభిప్రాయం కుదిరింది. అప్పటి సోవియెట్ నేత స్టాలిన్ రాధాకృష్ణన్ను ఆప్యాయంగా ప్రొఫెసర్ అని పిలిచేవారు. క్రెమ్లిన్లోని వారందరూ ఆయన పాండిత్యం, సౌజన్యం చూసి ముగ్ధులయ్యేవారు. విదేశాల్లో భారతరాయబారిగా సమరవంతగా సమర్థవంతగా బాధ్యతలు నిర్వర్తించిన రాధాకృష్ణన్కు నెహ్రూ ఆశీస్సులతో 1952వ సంవత్సరంలో మొట్టమొదటి భారత ఉపరాష్ట్రపతి పదవి వరించింది. 57 1952 1957 26, 20 1957 ?? 1962 వరకు రెండుసార్లు భారత ఉప రాష్ట్రపతిగా ఆ పదవికి నిండుదనం తెచ్చారు. రాధాకృష్ణన్ రాజ్యసభ అధ్యక్షుడిగా సభా నిర్వహణలో అసమాన చాతుర్యాన్ని ప్రదర్శించి అన్ని రాజకీయపార్టీల ప్రశంసలను అందుకున్న ఘనాపాఠి. కాగా 1962లో డాక్టర్ రాధాకృష్ణన్ భారత దేశ అత్యున్నత రాష్ట్రపతి పదవిని అలంకరించారు. ఈ పదవిలో 1967 వరకు 5 సంవత్సరాల పాటు దేశానికి తన సేవలు అందించారు. తన పదవీ కాలంలో రాధాకృష్ణన్ అనేక సమస్యలను ఎంతో సమర్థవంతంగా ఎదుర్కొన్నారు. చైనా, పాకిస్తాన్ల దండ యాత్రలు ఎదుర్కొనడంలో రాజకీయ చతురతను ప్రదర్శించి రాధాకృష్ణన్ రాష్ట్రపతి పదవికే వన్నె తెచ్చారు. కాగా తన రాజకీయ ఆప్తమిత్రుడైన జవహర్ లాల్ నెహ్రూ 1964 జూలై 27 న మరణించడంతో సర్వేపల్లి ఎంతో ఆవేదనకు గురయ్యారు. రాష్ట్రపతి పదవికి రాధాకృష్ణన్ ఒక నూతన నైతిక, రాజకీయ ఔన్నత్యాన్ని సంపాదించి పెట్టారు. ఉపాధ్యాయునిగా, ఆచార్యునిగా, విశ్వ విద్యాలయ ఉపాధ్యక్షునిగా, తత్వవేత్తగా, రాయబారిగా, ఉపరాష్ట్రపతిగా, స్వయంకృషితో అంచెలంచెలుగా ఎదిగి భారత రాష్ట్రపతిగా అత్యున్నత పదవీ శిఖరాన్ని అధిరోహించిన ఆ మహనీయుని జ్ఞాపకార్థం జయంతిని జాతీయ ఉపాధ్యాయ దినోత్సవంగా జరపడం ఉపాధ్యాయ లోకానికే గర్వ కారణం. రాధాకృష్ణన్ ఉపాధ్యాయ వృత్తిలో ఉన్నప్పుడు విద్యార్థులకు శ్రద్ధగా బోధించడమే కాకుండా వారిపై ప్రేమాభిమానాలు చూపేవారు. ఆయన మైసూరు నుంచి కలకత్తాకు వెళ్లేటప్పుడు గుర్రపు బండిని పూలతో అలంకరించి తమ గురువును కూర్చోబెట్టి రైల్వే స్టేషన్ వరకు విద్యార్థులు లాక్కుంటూ వెళ్లారు. చాలా పేద కుటుంబం నుంచి వచ్చిన ఆయన ఉన్నత స్థానాలను అలంకరించి అందరికీ ఆదర్శంగా నిలిచారనడంలో ఏమాత్రం సందేహం లేదు. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఆయనను గుర్తు చేసుకోవడం మనందరి బాధ్యత అని చెప్పడంలో ఏమాత్రం సందేహం లేదు. ఈనెల 5 శుక్రవారం సంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా (డాక్టర్ సర్వేపల్లి జయంతి) ఉపాధ్యాయ దినోత్సవం జరపడానికి సన్నహాలు చేస్తున్నారు.

## జిల్లాస్థాయి ఉత్తమ ఉపాధ్యాయురాలుగా రాధిక

**శివ్వంపేట సెప్టెంబర్ 4 జనంసాక్షి:**
మండల కేంద్రమైన శివంపేట గ్రామానికి చెందిన సకినం రాధిక గూడూరు గ్రామంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం కేజీబీవీలో గణిత ఉపాధ్యాయురాలుగా గత కొన్ని సంవత్సరాలుగా విధులు నిర్వహిస్తున్నారు. ఆమె సేవలను మెచ్చిన విద్యాశాఖ అధికారులు ఆమెను జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయురాలు గా ఎంపిక చేశారు. వరగంటి రాధిక 2007 లో నియామకం అయినప్పటి నుంచి నేటి వరకు గత 18 సంవత్సరాలు గా గణిత బోధన చేస్తూ, ఎంతో మంది గిరిజన బాలికలను ఉన్నతంగా తీర్చిదిద్దారు. రాధిక సేవలకు గుర్తింపుగా జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయురాలు గా ఎంపిక చేసిన జిల్లా విద్యా శాఖ అధికారి రాధాకిషన్, మండల విద్యా శాఖ అధికారి బుచ్చానాయక్ లకు ఆమె గురువారం ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భం గా పాఠశాల ప్రత్యేక అధికారి మంజుల, సహచర ఆధ్యాపకులు స్వరూపరాణి, జ్యోతి, జ్వాల, కోమలి, అన్నపూర్ణ, స్వప్న టీచర్లు రాధిక కు అభినందనలు తెలియజేశారు.



## విద్యార్థుల్లో అవగాహన పెంపొందించాలి

**- మెదక్ భరోసా కేంద్రం అవగాహన కార్యక్రమం**

**మెదక్, సెప్టెంబర్ 4 (జనం సాక్షి):** మెదక్ భరోసా కేంద్రం ఆధ్వర్యంలో టీజీడబ్ల్యూఆర్ జూనియర్ కాలేజీలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఎస్. మహేందర్, భరోసా లీగల్ అడ్వైజర్ అడ్వకేట్ స్వేత, కౌన్సిలర్ సౌమ్య, కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు పాల్గొన్నారు. విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం పెంపొందించేందుకు ప్రత్యేక కౌన్సెలింగ్ పద్ధతులను ప్రదర్శించారు. ఫిల్లిస్ క్రిస్టల్ మెథడ్ ద్వారా మానసిక శాంతి, అవగాహన పెరుగుతుందని వివరించారు. మేపోల్ యాక్టివిటీ ద్వారా ప్రతికూల ఆలోచనలు తగ్గుతాయని, బీచ్ బాల్ థెరపీతో భయం, అసురక్షిత భావాలు తొలగుతాయని తెలియజేశారు. అలాగే గోల్డెన్ సర్కిల్, స్టార్ థెరపీల ద్వారా విద్యార్థులు ధైర్యంగా ముందుకు సాగగలరని వివరించారు. యువతకు చట్టపరమైన అవగాహన, భద్రతా చర్యలు, మానసిక ఆరోగ్య పద్ధతులపై అవగాహన కల్పించడం ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని నిర్వాహకులు తెలిపారు.



# సమ సమాజ నిర్మాణంలో గురువుల పాత్ర కీలకం



**నంగునూరు, సెప్టెంబరు 4 (జనం సాక్షి)**
సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం నంగునూరు జూనియర్ కళాశాల, ఉన్నత పాఠశాల, మగ్దుంపూర్ ఉన్నత పాఠశాలల్లో ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఉపాధ్యాయులు, అధ్యాపకులను విద్యార్థులు సన్మానించారు. జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ శివకోటి, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు గొట్టిపర్తి రామస్వామి గౌడ్, మగ్దుంపూర్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు దాసరి సుధాకర్ మాట్లాడుతూ సమాజంలో ఉపాధ్యాయ వృత్తి ఎంతో ఉన్నతమైందని చెప్పారు ఉపాధ్యాయులు అంకితభావంతో పనిచేస్తూ విద్యార్థులను ఆదర్శ పౌరులుగా తీర్చిదిద్దాలని సూచించారు. సర్వేపల్లి రాధాకృష్ణన్ విశిష్టతను విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు దుబ్బుడు రవీందర్ రెడ్డి, కన్యాలాల్, భైరు సత్తయ్య, కత్తుల లక్ష్మారెడ్డి, జీడిపల్లి సురేందర్ రెడ్డి, దుద్దెడ పరశురాములు, ధీకొండ గోవర్ధన్, ఆదిరాల సాయినాథ శర్మ, రాజయ్య తడకంటి రాజు పాల్గొన్నారు.

### గురుపూజోత్సవం సందర్భంగా ఉపాధ్యాయులకు సన్మానం

**చేర్యాల (జనంసాక్షి) సెప్టెంబర్ 04 :**
సమ సమాజ నిర్మాణంలో గురువుల పాత్ర ఎంతో గొప్పదని చేర్యాల మండల విద్యాధి కారి రచ్చ కిష్టయ్య పేర్కొన్నారు. గురువారం మండల కేంద్రంలోని పోతిరెడ్డిపల్లి జిల్లా ప్రజా పరిషత్ పాఠశాలలో గురుపూజోత్సవం సందర్బంగా సామాజిక సేవకులు కత్తుల భాస్కర్ రెడ్డి సహకారంతో ఎంఈఓ, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులను శాలువాతో ఘనంగా సత్కరించారు. ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు తాటికొండ వెంకటేశ్వర్లు, ప్రాథమిక పాఠశాల హెచ్ఎం టింగరికారి కిషన్, సామాజిక సేవకులు అందే అశోక్, విశ్రాంత ప్రధానోపాధ్యాయులు దొంతుల మల్లయ్య, కందుల శివశంకర్, జర్నలిస్టులు పెండ్యాల రాజు, అత్తిన మధు, ఉపాధ్యాయులు తలారి కనకయ్య, కే.వేణుగోపాల్, సిహెచ్ అచ్యుత్, టీ.తుకారాం, ఎం.శ్రీనివాస్, దొంగల అయిల్ రెడ్డి, ఈ. ఆంజనేయులు, కర్రోళ్ల విజయ్ కుమార్, ఆర్. సంధ్యా రాణి, ఈ. శ్యామల, అంగన్వాడి టీచర్లు, వాలంటీర్లు, గ్రామస్థులు పాల్గొన్నారు.





# చేపల వ్యాపారులకు అన్ని విధాలుగా అండగా ఉంటా





నియోజకవర్గంలో చేపల వ్యాపారులు, మత్స్యకారులకు అన్ని విధాలుగా మద్దతుగా నిలిచి అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగిస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ కోనేటి పుష్పలత కౌన్సిలర్లు, స్థానిక ప్రజా ప్రతి నిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, చేపల వ్యాపారులు, ముదిరాజ్ కులస్తులు తదితరులు పాల్గొన్నారు.

**టీ న్యూస్ రిపోర్టర్‌ను పరామర్శించిన ఎమ్మెల్యే:** టీ న్యూస్ నియోజకవర్గ రిపోర్టర్ గా విధులు నిర్వహిస్తున్న సురేష్ మాతృమూర్తి మృతి చెందాడంతో విషయం తెలిసిన ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి సురేష్ స్వగ్రామ మండల పరిధిలోని కిష్టంపల్లి గ్రామం వెళ్లి సురేష్ మాతృమూర్తి పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సురేష్ కుటుంబ సభ్యులను పరామర్శించి, ధైర్యం తెలిపారు. ఆమె పవిత్ర ఆత్మకు శాంతి కలిగించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో నాయకులు తదితరులు ఉన్నారు.

**జడ్చర్ల రైల్వే గేట్ వద్ద హైమాస్ట్ సెంట్రల్ లైటింగ్ ప్రారంభించిన ఎమ్మెల్యే**
మున్సిపాలిటీ పరిధిలోని రైల్వే గేట్ వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన హైమాస్ట్ సెంట్రల్ లైటింగ్‌ను శాసనసభ్యులు జనంపల్లి అనిరుద్ రెడ్డి ఘనంగా ప్రారంభిం చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జడ్చర్ల పట్టణంలో ప్రజల సౌక ర్యార్థం మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తూ పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని, రాత్రి వేళల్లో ప్రజలు, వాహనదారులు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా రహదారులు వెలుగులతో కాంతులీనేలా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు.



## సీఎం చిత్రపటానికి భవన నిర్మాణకార్మికుల పాలాభిషేకం

**చేర్యాల (జనంసాక్షి) సెప్టెంబర్ 04 :** భవన నిర్మాణ కార్మికుల సంక్షేమం కోసం కార్మికులకు వచ్చే ఆర్థిక సదుపాయాలను రాష్ట్ర ప్రభుత్వం పెంచడాన్ని హర్షిస్తూ గురువారం చేర్యాల మండల కేంద్రంలోని అంగడి బజారు అంబేద్కర్ విగ్రహం వద్ద బీఎన్ఆర్ కేఎస్ ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా భవన నిర్మాణ కార్మిక సంఘం మండల అధ్యక్షులు కుర్రారం బాల నర్సయ్య మాట్లాడుతూ.. భవన నిర్మాణ సంక్షేమ బోర్డులో కార్మికులుగా పనిచేస్తున్న ప్రతి కార్మికునికి ప్రమాద మరణానికి రూ. 6.30 లక్షల నుంచి 10 లక్షలకు, సాధారణ మరణానికి రూ. 1లక్ష నుంచి 2 లక్షలకు అసెంబ్లీలో ఆమోదం తెలిపి పెంచడాన్ని అభినందిస్తున్నామని రాష్ట్ర ప్రభుత్వానికి, సీఎం రేవంత్ రెడ్డికి భవన నిర్మాణ కార్మికుల తరఫున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సెంట్రింగ్ సంఘం అధ్యక్షులు ల్యాగల నరసింహులు, కార్యదర్శి మురళి, గర్నపెల్లి నరేష్, నిమ్మల కర్ణాకర్, ల్యాగల అనిల్, ఎస్.కె జహంగీర్, ఆరుట్ల దాసు, వలిమె బాబురావు, చేర్యాల నరసింహులు, పలు గ్రామాల అధ్యక్ష కార్యదర్శులు పాల్గొన్నారు

## రిపోర్టర్‌ను పరామర్శించిన మాజీ మంత్రి లక్ష్మారెడ్డి



**జడ్చర్ల, సెప్టెంబర్ 4 (జనంసాక్షి):** జడ్చర్ల నియోజకవర్గం టీ న్యూస్ రిపోర్టర్ గా విధులు నిర్వహిస్తున్న సురేష్ మాతృమూర్తి చంద్రమ్మ గురువారం ఉదయం మృతి చెందడంతో విషయం తెలిసిన మాజీ మంత్రి, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ సి. లక్ష్మారెడ్డి మండల పరిధిలోని కిష్టంపల్లి సురేష్ స్వగ్రామం చేరుకొని చంద్రమ్మ పార్థివ దేహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా లక్ష్మారెడ్డి సురేష్ కుటుంబ సభ్యులను పరామర్శించి, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని, ధైర్యాన్ని తెలియజేశారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీ వైస్ చైర్మన్ యాదయ్య, నాయకులు కొండల్, శ్రీనివాస్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు. జడ్చర్ల మున్సిపాలిటీ పరిధిలోని 8వ వార్డు కౌన్సిలర్, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ సురేష్ కుటుంబ సభ్యులను పరమర్శించారు. తన సానుభూతిని తెలియజేశారు.


## కాంగ్రెస్ పార్టీలో చేరికలు



**శివ్వంపేట సెప్టెంబర్ 4 జనంసాక్షి :**
నియోజకవర్గంలో బలమైన రాజకీయపక్షంగా కాంగ్రెస్ పార్టీ అవతరించిందని నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి పేర్కొన్నారు. గురువారం మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్తా ఆధ్వర్యంలో మండల కేంద్రానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ మాజీ వార్డు మెంబర్ ముద్దగళ్ళ జ్యోతి బాలు, నాయకులు ఎంపటి శంకరయ్య, ఎంపటి ప్రవీణ్ లతో పాటు బీజేపీ పార్టీ కార్యకర్త బొట్టు నవీన్ కుమార్ లు గురువారం కాంగ్రెస్ పార్టీ నర్సాపూర్ నియోజ కవర్గ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమా లు, అమలు చేస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగిందన్నారు.

## మృతుని కుటుంబానికి అందరూ ఆర్థిక సహాయం

**చేర్యాల (జనంసాక్షి) సెప్టెంబర్ 04 :** చేర్యాల మండలం వీరన్నపేట గ్రామ పంచాయతీలో అంకితభావంతో సేవలందించిన గూడేపు బిక్షపతి ఇటీవల అకస్మాత్తుగా మరణించడంతో ఆయన కుటుంబానికి ఆర్థిక సహాయం అందించాలనే సంకల్పంతో గ్రామ పెద్దలు అందరూ ముందుకు వచ్చి ఉదారంగా విరాళాలు సేకరించారు. గురువారం గ్రామ యువకులు గ్రామ యువకులు బాధిత మృతుని కుటుంబాన్ని పరామర్శించి రూ. 25,300 అందజేశారు. బాధిత కుటుంబానికి అండగా నిలిచిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.






# మహిళా సంఘాల రుణాలను సద్వినియోగం చేసుకోవాలి

**- అడిషనల్ పిడి శ్రీనివాస్**

**గట్టు, సెప్టెంబర్ 4 (జనం సాక్షి)**
మహిళా సంఘాల బలోపేతానికి సంఘ సభ్యులు కృషి చేయాలని డిఆర్‌డివో అడిషనల్ పిడి శ్రీనివాస్ అన్నారు. గురువారం గట్టు మండల కేంద్రంలోని మహిళా సమైక్య భవనంలో ఏర్పాటు చేసిన సమావేశంలోపాల్గొని ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ఉన్నవారికి గొర్రెలు, గేదెల పెంపకంతో పాటు ఇతర పరిశ్రలు ఏర్పాటుకు కృషి చేస్తున్నామని అన్నారు. కిరాణా షాపు, హెూటల్స్ వాటి ధర ఆదాయ మార్గాలు పెట్టుకొని కుటుంబాన్ని పోషించుకోవాలన్నారు. సేంద్రియ పద్ధతిలో సాగు విధానంచేయాలన్నారు. మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్నపథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ చెన్నయ్య, మాజీ ఎంపీపీ విజయ్ కుమార్, వెంకటేశ్వరి,అక్షర ఇంచార్జ్ ఏపిఎం జయకర్, సీసీలు ఆంజనేయులు, రామకృష్ణ ,జ్యోతి దేవదాస్, శివ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## మండలంకు వ్యవసాయ పరికరాలు మంజూరు



**మల్దకల్ సెప్టెంబర్ 4 (జనంసాక్షి)**
మండలంలోని చిన్న,సన్నకారు రైతులకు ప్రభుత్వం 50% సబ్సిడీ అందించేదుకు 269 యూనిట్ల పరికరాలు కేటాయించారని వ్యవసాయ శాఖ అధికారిరాజశేఖర్ తెలిపారు. ఇందులో భాగంగా 196 బాటరీ స్ప్రేయర్ ,39 పవర్ స్ప్రేయర్ ,1 బండ్ ఫార్మర్లు ,14 కల్టివేటర్స్ కేజ్వీవీల్ సహా 10 రోటావేటర్స్,1 సీడ్ కం ఫర్టిలైజర్స్,2 పవర్ వీడర్ , 2 బ్రష్ కట్టర్, 2 పవర్ టిల్లర్, 2 స్ట్రా బేలర్స్ ఉన్నట్లు పేర్కొన్నారు.మహిళా రైతులు తమ పాసు పుస్తకం తో పాటు దరఖాస్తులు చేసుకోవాలని ఆయన కోరారు.

## టిఎల్‌ఎం మేళలో పెద్దొడ్డీ పాఠశాలకు మొదటి బహుమతి

**మల్దకల్ సెప్టెంబర్4 (జనంసాక్షి)**
మండల టిఎల్‌ఎం మేళా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మల్దకల్ లో 5 థీమ్స్ లలో నిర్వహించబడింది. దాదాపుగా 147 టిఎల్ ఎంలు ప్రదర్శన నిర్వహిం చారు. ముఖ్య అతిథి గా జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ కృష్ణ హాజరు కాగా,పది టిఎల్‌ఎం లను జ్యూరీ కమిటీ ఎన్నిక చేసి జిల్లాకు పంపించారు. ఇందులో పెద్దొడ్డీ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు నాగరాజు చేసిన టీచింగ్ లార్నింగ్ మెటీరియల్ కు మొదటి బహుమతి వచ్చింది. ఉదయం విజేతలకు మెమోంటోస్ సర్టిఫికెట్ ఇవ్వడం జరిగింది. పాఠశాల హెడ్మాస్టర్ వెంకటయ్య,చక్రధర్, విద్యార్థులు అభినందనలు తెలపారు. కార్యక్రమంలో ఎం.ఈ.ఓ సురేష్, జిహెచ్‌ఎం నరేష్, పాఠశాల హెడ్మాస్టర్ వెంకటయ్య,పెద్దొడ్డీ పాఠశాల విద్యార్థులు రాజశేఖర్,మధు ప్రియ, గణేష్ పాల్గొన్నారు.



# రైతాంగ సాయుధ పోరాట వారసులు కమ్యూనిస్టులు

**మతోన్మాదులు పోరాటాన్ని వక్రీకరిస్తే చరిత్ర క్షమించదు**

**కష్ట జీవులకు అండ ఎర్రజెండా**

**సిపిఎం రాజకీయ శిక్షణా తరగతుల్లో రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎండి.అబ్బాస్**



**చేర్యాల (జనంసాక్షి) సెప్టెంబర్ 04 :** నాడు భూమికోసం భుక్తి, కోసం వెట్టిచాకిరి విముక్తి కోసం, దున్నేవానికే భూమి కావాలని దొరలు, భూస్వాములు, రజాకర్ల దోపిడీ పీడనకు వ్యతి రేకంగా ఎట్టి చాకిరికి వ్యతిరేకంగా ప్రజలందరినీ ఎర్రజెండా నాయకత్వంలో కమ్యూనిస్టు పార్టీ కుల మతాలకతీతంగా ఐక్యం చేసి 10 లక్షల ఎకరాల భూములు పంచిన 4,500 మంది రక్తతర్పణం గావించిన చరిత్ర కమ్యూనిస్టు పార్టీదని ఈ పోరాటానికి నిజమైన వారసులు కమ్యూనిస్టులేనని ఈ పోరాటంతో ఏమాత్రం సంబంధం లేని మతోన్మాద శక్తులు చరిత్రను వక్రీకరించి ఆనాడు జరిగిన పోరాటాన్ని మతాల మధ్య జరిగిన పోరాటంగా చిత్రీకరించి తప్పుదోవ పట్టిస్తున్నారని దీనిని ప్రజలు చరిత్ర క్షమించదని తగిన బుద్ధి మతోన్మాదులకు చెబుతారని సిపిఎం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎండి. అబ్బాస్ అన్నారు. గురువారం భద్రకాళి ఫంక్షన్ హాల్ లో చేర్యాల పట్టణం, చేర్యాల రూరల్ మండలం, కొమురవెల్లి, మద్దూరు, దూల్మిట్ట మండలాల చేర్యాల ప్రాంతీయ కార్యకర్తల రాజకీయ శిక్షణ తరగతులు జరిగాయి. ఈ శిక్షణ తరగతులకు ముఖ్యఅతిథిగా హాజరైన ఎండి అబ్బాస్ "కమ్యూనిస్టు ఉద్యమ విశిష్టత-పార్టీ నిర్మాణం"అనే అంశంపై బోధించారు. ఈ సందర్భంగా అబ్బాస్ మాట్లాడారు. జిల్లావ్యాప్తంగా ప్రజా సమస్యల పరిష్కారం కోసం బలమైన ఉద్యమాలు నిర్మిస్తామని తెలిపారు. శిక్షణ తరగతుల్లో సిపిఎం సిద్దిపేట జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి మాట్లాడుతూ.. సెప్టెంబర్ 16వ తేదీన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట బైరాన్ పల్లి అమరవీరుల సంస్కరణ సభ బైరాన్ పల్లిలో జరుగుతుందని ఈ సంస్మరణ సభకు ముఖ్యఅతిథిగా సిపిఎం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు చుక్క రాములు ముఖ్య అతిథులుగా హాజరవుతున్నారని ఈ సందర్భంగా చేర్యాల నుండి భారీ బైక్ ర్యాలీ బైరాన్ పెల్లి వరకు ఉంటుందని తెలిపారు. బైరాన్ పల్లిలో జరిగే సంస్మరణ సభకు ప్రజలు అధిక సంఖ్యలో హాజరై పెద్ద ఎత్తున జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ శిక్షణ తరగతులకు సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కొంగరి వెంకట మావో ప్రిన్సిపల్ గా వ్యవహరించారు. తరగతులలో సిపిఎం సీనియర్ నాయకులు నక్కల యాదవ రెడ్డి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాళ్ల బండి శశిధర్, జిల్లా కమిటీ సభ్యులు ఆలేటి యాదగిరి, చేర్యాల మండల కార్యదర్శి బండకింది అరుణ్ ,బద్దిపడగ కృష్ణారెడ్డి, కుమార్, తాడూరి రవీందర్, మద్దూరు మండల కార్యదర్శి ఎండీ షఫీ ,దాసరి ప్రశాంత్, చేర్యాల పట్టణ కార్యదర్శి రాళ్ల బండి నాగరాజు, దూల్మిట్ట మండల కార్యదర్శి పోతిరెడ్డి రాజు, నాయకులు ఇప్పకాయల శోభ, తేలు ఇస్తారీ, పోలోజు శ్రీహరి, తుప్పతి రాజు,బోయినీ మల్లేశం, ముస్త్యాల ప్రభాకర్, ఆముదాల రంజిత్ రెడ్డి, గొర్రె శ్రీనివాస్, నాగపురి కనకయ్య, బుట్టి చెందు,కుమార్, కరీం, తదితరులు పాల్గొన్నారు.

# సేవ ద్వారానే సమాజంలో నిజమైన గుర్తింపు

**- నర్సాపూర్ కాంగ్రెస్ ఇంచార్జి ఆవుల రాజిరెడ్డి**




**శివ్వంపేట సెప్టెంబర్ 4 జనంసాక్షి:**
సేవల ద్వారానే సమాజంలో నిజమైన గుర్తింపు లభిస్తుందని భావితరాలకు జన్మనిచ్చే తల్లులు సంపూర్ణ ఆరోగ్యంగా ఉండాలనే మంచి ఉద్దేశ్యంతో మాతృ దేవోభవ కార్యక్రమానికి శ్రీకారం చుట్టి గర్భిణీ మహిళలకు న్యూట్రిషన్ కిట్ల పంపిణీ చేపడుతున్నామని నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆవుల రాజిరెడ్డి పేర్కొన్నారు. గురువారం శివంపేట మండలంలోని రత్నాపూర్, చండి, శివ్వంపేట గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి రాజిరెడ్డి పర్యటించి, సుమారు 91 మంది గర్భిణీలకు రాజిరెడ్డి తన స్వంతహగా మాతృదేవోభవ కిట్లను అందజేశారు. ఈసందర్భంగా రాజిరెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో ఆరోగ్యపు సమతుల్యత కోసం సరిపోను ఆహారం తీసుకోకపోవడంతో వల్ల గర్భిణీ స్త్రీలకు అనారోగ్య సమస్యలు ఏర్పడతాయని, మహిళలలో ఎక్కువగా రక్తహీనత సమస్యలు, గర్భిణీలు ఎదుర్కొనే పౌష్టికాహార సమస్యలను అధిగమించాలనే ఈ న్యూట్రిషన్ కిట్లు అందించాలని, సంకల్పిం చుకున్నానున్నారు. నియోజకవర్గంలోని గర్భిణీలకు ఎలాంటి అనారోగ్య సమస్యలు రాకూడదనే ఇలాంటి కిట్లు అందించాలనే ఆలోచన తమకు వచ్చిందన్నారు. చిన్నపిల్లలకు ఏవైనా అనారోగ్య సమస్యలుంటే, మెరుగైన వైద్య సేవలు అవసరం ఉంటే తనను సంప్రదిస్తే, అక్కడి డాక్టర్లతో మాట్లాడి తన వంతు సహకారం అందిస్తానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ వెంకట్రాంరెడ్డి, వైస్ చైర్మన్ వేణుగోపాల్ రెడ్డి, మండల సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్తా, లక్ష్మీకాంతారావు, రాష్ట్ర నాయకులు చింతల కరుణాకర్ రెడ్డి, మాధవరెడ్డి, సుదీర్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ కమల పూల్ సింగ్, వారాల గణేష్, ఇసారపు శ్రీనివాస్ గౌడ్, రాజు, కములయ్యగారి వెంకటేష్, సయ్యద్ దావుద్, షేకాలి, తిరుపతి రాథోడ్, దేవనబోయిన కృష్ణ, బిస్కుందు అంజయ్య తదితరులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

# నిరుపేదలకు వరం ఎల్‌ఓసి : ఎమ్మెల్యే జిఎంఆర్

**పటాన్చెరు సెప్టెంబర్ 4 (జనం సాక్షి)**
నిరుపేదలకు కార్పొరేట్ వైద్యం అందించడంలో ముఖ్యమంత్రి సహాయనిధి వరప్రదాయనిగా నిలుస్తోందని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. బొల్లారం మున్సిపల్ పరిధిలోని పురాణా బస్తీ కాలనీకి చెందిన అహమ్మది కథాన్ గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. మెరుగైన వైద్య చికిత్స కోసం స్థానిక శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ద్వారా ప్రభుత్వానికి దరఖాస్తు చేసుకున్నారు ఈ మేరకు ప్రభుత్వం మంజూరు చేసిన రెండు లక్షల 50 వేల రూపాయల ఎల్‌ఓసిని గురువారం క్యాంపు కార్యాలయంలో అహమ్మది కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే జిఎంఆర్ చేతుల మీదుగా అందజేశారు.



# చిన్నంబావిలో సౌకర్యాలపై దృష్టి సారించాలి

## బీసీ పొలిటికల్ జెఎసి స్టేట్ చైర్మన్ డాక్టర్ రాచాల యుగంధర్ గౌడ్



**చిన్నంబావి సెప్టెంబర్ 4 జనం సాక్షి**

చిన్నంబావి మండలం ఏర్పడి తొమ్మిదేళ్లు కావస్తున్నా కనీస సౌకర్యాలకు నోచుకోవడం లేదని ఇకనైనా మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రత్యేక దృష్టి సారించి మౌలిక వసతుల కల్పనకు చర్యలు చేపట్టాలని బీసీ పొలిటికల్ జెఎసి స్టేట్ చైర్మన్ డాక్టర్ రాచాల యుగంధర్ గౌడ్ విజ్ఞప్తి చేశారు. గురువారం చిన్నంబావి మండల కేంద్రంలో పర్యటించిన ఆయన అద్దె భవనంలో నడుస్తున్న తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించి తహసిల్దార్ తో మండల సమస్యలపై మాట్లాడిన అనంతరం సంత జరిగే ప్రాంతాన్ని, అక్కడి వసతులను పరిశీలించి వ్యాపారులు, ప్రజల ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ కనీసం పంచాయతీ కూడా కాని చిన్నంబావి ని మండలం చేశారు. కానీ మౌలిక వసతులు కల్పించడంలో మాత్రం మర్చిపోయారన్నారు. మండల కార్యాలయాలు అన్నీ ఇప్పుడు అద్దె భవనాల్లోనే కొనసాగుతున్నాయని, ఇంటిగ్రేటెడ్ మండల అధికారుల భవనాన్ని వెంటనే నిర్మించాలని కోరారు. ఇక్కడ దేవాదాయ భూములను ఏ ప్రభుత్వం అధికారంలో ఉంటే ఆ పార్టీ నాయకులు కబ్జా చేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయని, దీన్ని నిర్మూలించడంతో పాటు దేవాదాయ భూముల సర్వే చేసి తిరిగి ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలన్నారు. ఇక్కడ వేసవి వేస్తే ఓ అధికార పార్టీ నాయకుడు నల్ల మట్టి అక్రమ దందా చేయడమే గాక రైతులను అడ్డుపెట్టుకొని సింపతి సాధిస్తున్నాడని, ఆ నాయకుడి అక్రమ దందాను అరికట్టాలని మైనింగ్, పోలీసు శాఖకు విజ్ఞప్తి చేశారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని మండల కేంద్రంలో వెంటనే ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఏర్పాటు చేయాలన్నారు. మండల కేంద్రంలో బస్టాండు లేకపోవడంతో ప్రజలు ఎండకు, వర్షానికి రోడ్డుమీద నిలబడి బస్సుల కోసం ఎదురుచూడాల్సిన దుస్థితి ఉందని, ప్రయాణికుల సౌకర్యార్థం బస్టాండు నిర్మించాలని కోరారు. ఇక్కడ మూడేళ్ల కిందట సంత ఏర్పాటు చేశారని, మండలంలోని 17 గ్రామ పంచాయతీల నుంచి ప్రజలు సంతకు వస్తుంటారని కానీ ఇక్కడ తాగునీరు, టాయిలెట్స్ లేకపోవడంతో వ్యాపారులతో పాటు ఇక్కడికి వచ్చే ప్రజలు ముఖ్యంగా మహిళలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, మంత్రి జూపల్లి కృష్ణారావు మరియు జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి మండల కేంద్రంలో పబ్లిక్ టాయిలెట్స్ నిర్మించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ పొలిటికల్ జెఎసి నాయకులు వివి గౌడ్, బత్తుల జితేందర్, రాఘవేందర్ గౌడ్, నాగరాజు, యశ్వంత్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# సాదా బైనామాలకు లైన్ క్లియర్



సదస్సులు నిర్వహించిన దాఖలాలు లేవు. దీంతో సాదా బైనామాలతో పాటు అసైన్డ్ భూముల సమస్యల పరిష్కారానికి ధరణిలో ఏలాంటి మార్గాలను చూపించలేదు. దీంతో పాటు గ్రామ రెవెన్యూ అధికారుల వ్యవస్థను రద్దు చేయటంతో రైతుల కష్టాలు మరింత పెరిగాయి.

**సాదాబైనామాల సమస్యపై కాంగ్రెస్ ఫోకస్**

రైతులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యల్లో ఒక్కటి సాదాబైనామా. గతంలో చాలమంది రైతులు తెల్లకాగితాలపై, రెవెన్యూ స్టాంపు పేపర్లపై భూములు క్రయవిక్రయాలు చేశారు. ఇవీ అధికారికం కాకపోవటంతో వీటికి రిజిస్ట్రేషన్లు జరగలేదు. ఫలితంగా బ్యాంకుల్లో వీరికి రుణాలు కూడా అందటం లేదు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత రైతుల సమస్యల పరిష్కారంపై ఫోకస్ చేసింది. ప్రధానంగా క్షేత్రస్థాయిలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం ఏప్రిల్, మే, జూన్ నెలల్లో రెవెన్యూ గ్రామ సదస్సులను ప్రభుత్వం నిర్వహించింది. ఈ సదస్సుల్లో అత్యధికంగా సాదాబైనామాలపైనే దరఖాస్తులు వచ్చాయి. గతంలో దరఖాస్తు చేసుకున్న రైతులు మరోసారి భూభారతి సదస్సులో దరఖాస్తులు చేశారు. దీంతో ప్రభుత్వం హైకోర్టును అశ్రయించి, సాదా బైనామాలపై మధ్యంతర స్టే ఉత్తర్వులను ఎత్తివేయాలని కోరింది. దీంతో గత ప్రభుత్వం తీసుకవచ్చిన 112జీవో స్థానంలో కొత్తగా భూ భారతి చట్టం తీసుకవచ్చిన అంశాన్ని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. ఎట్టకేలకు కోర్టు విచారణ అనంతరం సాదాబైనామాలకు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది.

**క్షేత్రస్థాయిలో పరిశీలన తరవాతే..!**

కుప్పలు, తెప్పలుగా సాదాబైనామాల దరఖాస్తులు వస్తుండటంతో ప్రభుత్వం భూ భారతి చట్టం ప్రకారం పట్టాదారు పాస్ పుస్తకాలు జారీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. 12ఏళ్ల పాటు భూమి స్వాధీనంలో ఉండి, ప్రభుత్వం నిర్ధేశించినట్టుగా రాతపూర్వకంగా ఒప్పందం ఉంటే సాదా బైనామాలు చెల్లుతాయని ప్రభుత్వం ఇటీవల కోర్టుకు విన్నవించింది. దీంతో పాటు గతంలో సాదా బైనామాల కోసం వచ్చిన దరఖాస్తుల్లో ఎన్ని అర్హతలను కలిగి ఉన్నాయో కూడా అధికారులు గుర్తించనున్నారు. రైతుల దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి, అర్హత కలిగిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలనతో పాటు పంచాయతీ కార్యాలయంలో నోటీస్ బోర్డులో వివరాలను అంటించి అభ్యం తరాలను స్వీకరించనున్నారు. అన్ని రకాల పరిశీలన తరువాతే అర్హులను గుర్తించి పట్టాదారు పాస్ పుస్తకాలను అందించేందుకు అధికార యంత్రాంగం ఏర్పాట్లు చేస్తోంది.

# నిస్వార్థ నాయకులు హరీష్ రావు

**ఎమ్మెల్యే సునితా లక్ష్మారెడ్డి**



**మెదక్ జిల్లా బ్యూరో, సెప్టెంబర్ 4(జనం సాక్షి ):**

నిస్వార్థ నాయకులు మాజీ మంత్రి హరీష్ రావు అని ఎమ్మెల్యే సునితాలక్ష్మారెడ్డి అన్నారు. గురువారం వారు మాట్లాడుతూ కేసీఆర్‌కు కుడిభుజంలాంటి హరీష్ రావు బీఆర్ఎస్ పార్టీకి నిజమైన సంపద అని, ఆయనను బలహీన పరిచేలా వ్యాఖ్యలు చేయడం తెలంగాణకే నష్టం అన్నారు. కాంగ్రెస్ డొల్లతనాన్ని శాసనసభలో వాదనలతో నిలదీయడం ఆయన ప్రతిభకు నిదర్శనమణి ఎమ్మెల్యే ప్రకటనలో తెలిపారు. ఇలాంటి నాయకుడిపై ఆరోపణలు చేయడం విడ్డూరం అన్నారు. పార్టీలో ఏ శాఖఇచ్చినా సమర్థవంతంగా నడిపిన వ్యక్తి ఆయన..పార్టీ లో ఎవరికైనా కెసిఆర్ మాటే శిరోధార్యం. పాలమూరు పర్యటనలో రేవంత్ వ్యాఖ్యలు గర్హనీయమైనవి టీడీపీతో పోల్చడం అవగాహనారాహిత్యం, అపరిపక్వతనం అన్నారు.



# ఘనంగా కౌన్సిలర్ ప్రశాంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

**శుభాకాంక్షలు తెలిపిన మాజీ మంత్రి లక్ష్మారెడ్డి, బిఆర్ఎస్ నాయకులు అభిమన్యు రెడ్డి**

**పారిశుద్ధ కార్మికులకు దుప్పట్ల పంపిణీ..**

**మున్సిపల్ కార్యాలయంలో అన్నప్రసాద వితరణ..**

**జడ్చర్ల, సెప్టెంబర్ 4 (జనంసాక్షి) :** జడ్చర్ల మున్సిపాలిటీ 24వ వార్డు కౌన్సిలర్ కోట్ల ప్రశాంత్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వ హించారు. గురువారం 24వ వార్డులో ప్రశాంత్ రెడ్డి స్వగృ హంలో నిర్వహించిన పుట్టిన రోజు వేడుకలలో మాజీ మంత్రి, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ సి. లక్ష్మారెడ్డి, బిఆర్ఎస్ యువనేత చించోడు అభిమన్యు రెడ్డి లు హాజరై ప్రశాంత్ రెడ్డిని శాలువాతో ఘనంగా సన్మానించి, కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రశాంత్ రెడ్డి తన పుట్టిన రోజును పురస్కరించుకొని మున్సిపల్ పారిశుద్ధ కార్మికులకు దుప్పట్లను పంపిణీ చేశారు. అలాగే మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కౌన్సిలర్లకు, సిబ్బంది, పరిశుద్ధ కార్మికులకు అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న కౌన్సిలర్లు, సిబ్బంది, కార్మికులు, నాయకులు, ప్రశాంత్ రెడ్డి మిత్ర బృందం తదితరులు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ప్రశాంత్ రెడ్డి తన పుట్టినరోజు సందర్భంగా పారిశుద్ధ కార్మి కులకు దుప్పట్లను పంపిణీ చేసి తన అభిమానాన్ని చాటుకు న్నారు. తన పుట్టినరోజు సందర్భంగా ప్రశాంత్ రెడ్డి ప్రతి ఏటా నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలకు పలువురు అభినందించారు.

# కొండారెడ్డి చెరువును పరిశీలించిన ఎమ్మెల్యే



**నారాయణపేట జిల్లా బ్యూరో(జనం కోసం):** నారాయణపేట పట్టణంలోని కొండారెడ్డిపల్లి చెరువు దగ్గర గణేష్ నిమజ్జనం ఏర్పాట్లను గురువారం సాయంత్రం ఎమ్మెల్యే డా చిట్టెం పర్ణిక రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వినాయకుల నిమజ్జనం పూర్తి అయ్యేవరకు అధికారులు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా, భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. నిత్యం పర్యవేక్షణ చేయాలని సూచించారు.

# పిఆర్‌టియు టిఎస్ నూతన కమిటీ ఏన్నిక

**రాజాపూర్, సెప్టెంబర్ 4 (జనంసాక్షి) :**

మండల కేంద్రంలో గోపికాంత్ రెడ్డి అధ్యక్షతన జరిగిన పిఆర్‌టి యుటిఎస్ రాజాపూర్ మండల శాఖ కార్యవర్గ సమావేశంలో పిఆర్‌టి యుటిఎస్ రాజా పూర్ మండల శాఖ అధ్యక్షునిగా లాల్కోట ఉదయ్ కుమార్, మండల ప్రధాన కార్యదర్శిగా మోజెస్ ఎన్నుకోబడిన కరు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా శాఖ అధ్యక్షుడు మదన్మోహన్ యాదవ్, ప్రధాన కార్యదర్శి సుధాకర్ రెడ్డి హాజరైనారు. ఈ ఎన్నిక కార్యక్రమానికి పరిశీలకులుగా తిరుపతి రెడ్డి , అధికారిగా సత్యనారాయణ హాజరైనారు. ఈ కార్యక్రమంలో స్టేట్ అసోసియేట్ ప్రెసిడెంట్ తిమ్మా రెడ్డి, ఎల్లయ్య, రాష్ట్ర కార్యదర్శి సుందర్లాల్ మండల సీనియర్ కార్యకర్తలు, జై వర్ధన్ రెడ్డి, సంజీవరెడ్డి, విజయభాస్కర్, శ్రీధర్ రెడ్డి, అబ్దుల్ అజీజ్ ,శివప్రసాద్, విష్ణువర్ధన్ గౌడ్, నరేష్ గౌడ్ వెంకటేశ్వర్ రెడ్డి, కృష్ణయ్య మహిళా ఉపాధ్యక్షురాలు స్వర్ణలత, రాధా, సరళ,పద్మావతి,సరోజ, సంగీత, సరిత, ప్రవీణ,శిరీష తదితరులు పాల్గొన్నారు.





## సురవరం సుధాకర్ రెడ్డి స్మారకంగా గ్రామానికి ఇందిరమ్మ ఇల్లు

**- హర్ష వ్యక్తం చేసిన కంచుపాడు రామయ్య చారి**

**మానవపాడు, సెప్టెంబర్ 04 (జనం సాక్షి)**
జోగులాంబ గద్వాల జిల్లా, ఉండవెల్లి మండల పరిధిలోని కంచుపాడు గ్రామంలో.. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అండదండలతో.. అలంపూర్ మాజీ శాసనసభ్యుడు.. సంపత్ కుమార్ ఆదేశాల మేరకు.. సిపిఐ జాతీయ మాజీ ప్రధాన కార్యదర్శి సురవరం సుధాకర్ రెడ్డి స్మారకంగా.. ఉద్యమ స్ఫూర్తి నిదర్శనంగా గ్రామంలోని ఇందిరమ్మ ఇళ్లను నూతనంగా రిలీజ్ చేయడం జరిగిందని కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు కంచి పాడు రామయ్య చారి గురువారం పేర్కొన్నారు. సురవరం సుధా కర్ రెడ్డి పేరుతో గ్రామంలోని ప్రతి ఒక్కరు బాగుండాలని.. సూరవరం సుధాకర్ రెడ్డిని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవా లని ఇటీవల ఏఐసీసీ కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ ఆధ్వర్యంలో సిఎం రేవంత్ రెడ్డిని కలిసి మా కంచుపాడు గ్రామా నికి అభివృద్ధికి బాట వేయాలని కంచుపాడు రామయ్య చారి పేర్కొన్న విషయం అందరికీ తెలిసిందే. నూతనంగా ఈ ఇంది రమ్మ ఇల్లు సాంక్షన్ కావడంతో లబ్ధిదారులు సంతోష వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ జె అశోక్, గ్రామస్తులు పుల్లన్న, కరుణమ్మ, సుజాత, సునీత, లక్ష్మీదేవి, సుజాత, శాలు, తదితరులు ఉన్నారు.

## పట్టపగలే మహిళా మెడలో పుస్తెల తాడు చోరీ

**జడ్చర్ల, సెప్టెంబర్ 4 (జనంసాక్షి):**
మున్సిపాలిటీ పరిధిలోని కావేరమ్మపేటలో పట్టపగలే మహిళా మెడలో పుస్తెల తాడును దుండగులు చోరీ చేశారు. పోలీసులు, బాధితులు తెలిపిన వివరాల మేరకు కావేరమ్మపేట లోని ఫ్రీజన్ కాలనీకి చెందిన గోధ నాగలక్ష్మి (28) గురువారం ఉదయం అందాద 10 గంటల సమయంలో గ్రామంలోని పోస్ట్ ఆఫీస్ దగ్గర ఉన్న రేషన్ షాపుకు బియ్యం తీసుకుని రావడానికి వెళ్లి, బియ్యం తీసుకొని అక్కడే రేషన్ షాప్ సమీపంలో ఆమె పాత ఇంటి దగ్గర బియ్యాన్ని ఉంచి తిరిగి ఫ్రీజన్ కాలనీలో ఉన్న ఆమె ఇంటికి తిరిగి వెళుతుండడంతో ఉదయం అందాద 11 గంటల సమయంలో ఆమె ఇంటికి కొద్ది దూరంలో ఫ్లైఓవర్ అండర్ పాస్ దగ్గర ఒక వ్యక్తి కొద్ది దూరంలో బైక్ నిలుపుకొని ఉండగా ఇంకొక వ్యక్తి ఆమె వెనకాల వస్తూ ఆమె మెడలో ఉన్న 3 తులాల 3 మసాల పుస్తెల తాడు తెంపుకొని ఇద్దరూ కలిసి బైకుపై ఎక్కి పారిపోయారని, ఆమె గట్టిగా అరుపులు కేకలు వేయగా సమయంలో అటుగా వస్తున్న కాలనీ వాసులు వచ్చి చూడగా దుండగులు వేగంగా 44వ జాతీయ రహదారిపైకి ఎక్కి వెళ్లి పారిపోయారని తెలిపారు. బాధితురాలు ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. అక్కడే సమీపంలో ఉన్న సిసి ఫుటేజ్ ల ఆధారంగా దొంగలను గుర్తించే ప్రయత్నం చేస్తున్నారు.

## ఎల్వోసి అందజేత

**ఊర్కొండ:సెప్టెంబర్ 4(జనం సాక్షి) :** మండల పరిధిలోని ఊరుకొండపేట గ్రామానికి చెందిన రజియా బేగం భర్త కీర్తి శేషులు సులేమాన్ అనారోగ్యంతో బాధపడుతూ నిమ్స్‌లో చికిత్స పొందుతూన్న బాధితురాలికి జడ్చర్ల శాసన సభ్యులు జనంపల్లి అనిరుద్ రెడ్డి సహకారంతో గురువారం రూ.2,50,000 ఎల్వోసి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ నాయకులు రషీద్, శ్రీనివాసులు తదితరులు ఉన్నారు.

# ఉపాధ్యాయుల చేతుల్లోనే దేశ భవిష్యత్తు

**ఉపాధ్యాయులందరికి జాతీయ ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు**



**నాగర్ కర్నూల్ జిల్లా బ్యూరో, సెప్టెంబర్ 4(జనంసాక్షి):** తరగతి గదిలో దేశ భవిష్యత్తు నిర్మాణం కావడం అంటే అది ఉపాధ్యాయుల చేతుల్లోనే ఉంది. శాస్త్రవేత్తలు డాక్టర్లు పరిశోధకులు ఎవరైనా తయారు చేసేది గురువులే. నేటి సమాజంలో అత్యంత ప్రాచుర్యం పొందిన ఆన్లైన్ సమాచారం సైతం గురువుల ద్వారా వచ్చినదే. సామాజికంగా ఆర్థికంగా రాజకీయంగా సంపూర్ణమైన వ్యక్తి వికాసవంతంగా ఎదగాలంటే అందులో గురువుగారి కృషి అన్నిర్వచనీయం.రాజకీయ నాయకులు ప్రతిభావంతమైన వికాస వంతమైన పరిపాలన సాగించాలంటే గురువులే ప్రామాణికం.అందుకే ఉపాధ్యాయుడిగా బాధ్యతలు నిర్వర్తించి దేశంలోనే అత్యున్నత పదవి అయిన రాష్ట్రపతి పదవిని చేపట్టిన సర్వేపల్లి రాధాకృష్ణన్ ఈనాటి గురువులకు విద్యార్థులకు ఆదర్శం. ఆయనను ఆదర్శంగా తీసుకొని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ప్రతి ఏటా సెప్టెంబర్ ఐదున జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం జరుపుకోవడం ఆనవాయితీగా మారింది. ఈ సందర్భంగా ఉపాద్యాయులందరికి జాతీయ ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు.

### నిబద్ధతతో పనిచేయాలి

**- సాయిరెడ్డి, ఉపాద్యాయులు,జి.ప.ఉ.పా,కల్వకోల్, పిఆర్ టియూ జిల్లా కార్యదర్శి.**



దేశ భవిష్యత్తు తరగతి గదిలో రూపుదిద్దుకుం టుందనే కొఠారి మాటలు నిజం కావాలంటే జాతి నిర్మాతలైన ఉపాధ్యాయుల సేవలను సమాజం సక్రమంగా సద్వినియోగం చేసుకోవాలి. ఉపాధ్యాయులు సమాజంతో మమేకమై పనిచేయాలి, విద్యార్థులు ఉన్నత స్థితికి ఎదిగేటట్లు కృషి చేయడం ప్రతి ఉపాధ్యాయుడి కర్తవ్యం. అంకిత భావం, నిబద్ధతతో ఉపాధ్యాయులు పనిచేసి విద్యార్థుల్లో సామర్థ్యాలు పెంచేటట్లు, సర్వతోముఖ అభివృద్ధికి కృషి చేయాలి. ప్రభుత్వ పాఠశాలల గౌరవాన్ని నిలబెట్టడానికి, బలోపేతానికి ప్రభుత్వం, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు కృషి చేయాలి.

### విద్యారంగానికి అధిక నిధులు కేటాయించాలి

**- డాక్టర్ పి రాములు ప్రిన్సిపాల్ శ్రీవేంకటేశ్వర ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ అటానమస్ కళాశాల-పాలెం.**



అంతరాలు లేని సమాజం నిర్మించబడాలంటే కామన్ స్కూల్ విధానం అమలు కావాలి. పాఠశాలలు కూడా నేడు అంతరాలు ఉన్న పాఠశాలలుగా మారిపోయాయి. ఉన్నోడి కోబడి, లేనోడికోబడి అన్న విధంగా నేడు ఉన్నది. ప్రభుత్వ బడి అంటే నిరుపేదల, కూటికి లేని వారి బడిగా మారిపోయింది. పేద,ధనిక తేడా లేని,కులమత వ్యత్యాసాలు లేని అందరూ ఒకే పాఠశాలలో చదువుకునేటువంటి కామన్ స్కూల్ విధానాన్ని ప్రభుత్వాలు తీసుకుని రావాలి. రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగానికి 15 శాతం నిధులను తప్పకుండా కేటాయించాలి. కేంద్ర బడ్జెట్లో కనీసం 6శాతం నిధులను కేటాయింపు చేయాలి.

### ఉపాద్యాయుడు నిరంతరం విద్యార్థి

**- ఎస్.పద్మ, అంగన్వాడీ టీచర్, కల్వకోల్.**



ఉపాధ్యాయుడు జీవితాంతం విద్యార్థే.రాబోయే తరానికి మార్గదర్శకుడే కానీ, ఉపాధ్యాయుడు ఉపదేశకుడు కాదు.పాఠశాలలో చదువు మొత్తం జీవితానికి శిక్షణ ఇవ్వలేదు.స్కూళ్లల్లో పిల్లవానిలో నేర్చుకునే నైపుణ్యాన్నే కలిగించాలి.కానీ మొత్తం సమాచారం ఇవ్వవలిసిన అవసరం లేదు.ఆ సమాచారం అంతా జీవితానికి పనికి వస్తుందన్న నమ్మకం లేదు.ప్రతి మనిషి ఎప్పటికప్పుడు ఉన్న పరిస్థితులను కనుగుణంగా కొత్త సమాచారాన్ని కొత్త నైపుణ్యాన్ని స్వతహాగా కలిగించు కోవాలి.ఫ్యూడల్ సమాజంలో అక్షరాస్యత అవసరం లేదు.ఆనాడు విధేయతే ప్రధానం.అందుకే ఆ సమాజం విధేయతే నేర్పింది.శిక్షణకు అక్షరాస్యత ప్రధానం.ఆర్థిక వ్యవస్థ ను కాపాడుకునేందుకు నిర్బంధ అక్షరాస్యత మొదలైంది.

### విద్యార్థుల ప్రవర్తన పై తల్లిదండ్రులు శ్రద్ధ చూపాలి

**- జి.ప్రశాంతి, ప్రిన్సిపాల్,ఎంజెపి జూనియర్ కళాశాల,తెల్కపల్లి.**



తరగతి గదిలో 8 గంటలు ఉంటే ఇంటిదగ్గర 15 గంటలు విద్యార్థి ఉంటాడు. ఎప్పటికప్పుడు విద్యార్థి చదువు పట్ల తల్లిదండ్రులు పరిశీలిస్తూ ఉండాలి. కానీ పాఠశాలకు పంపి తమ బిడ్డల పట్ల వారి ప్రవర్తన పట్ల తల్లిదండ్రులు శ్రద్ధ చూపడం లేదు. గతంలో మాదిరిగా తరగతి గదిలో దండన చేయడం లేదు. దీంతో విద్యార్థుల పై ఉపాధ్యాయుల నియంత్రణ కొరబడింది. తల్లి దండ్రులు విద్యార్థుల చదువులపై ప్రత్యేక శ్రద్ధ కనబరిస్తే వారు ఉత్తమ విద్యను అభ్యసించి ఉత్త మ ఉపాధ్యాయుడిగా.తీర్చి గిద్దబడుతారు. నేడు జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా సర్వేపల్లి రాధాకృష్ణను ఆదర్శంగా తీసుకొని ఉన్నత శిఖరాలకు ఎదగాలని కోరుకుంటున్నా.

# పదేళ్ళపాలనలో జరగలేని అభివృద్ధి రెండేళ్ళలో చేశాం

**ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి**

**రాజాపూర్, సెప్టెంబర్ 4(జనంసాక్షి) :** మండల పరిధిలోని అగ్రహారం పొట్లపల్లిలో రూ.33 లక్షలతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, సిసి రోడ్లకు నిర్మాణ పనులకు ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి శంకుస్థాపన చేశారు. కల్లేపల్లి గ్రామంలో రూ.20 లక్షలతో నిర్మించిన నూతన గ్రామపంచాయతీ భవనం ప్రారం భోత్సవం చేశారు. అనంతరం రూ.18 లక్షలతో వేసిన సిసి రోడ్డును ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం నూతన గ్రామ పంచాయతీ ఆవరణలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ గత పదిసంవత్సరాలలో జడ్చర్ల ఎమ్మెల్యేగా, మంత్రి గా పనిచేసిన నాయకులు చేయలేని అభివృద్ధి రెండేళ్ళలో కాంగ్రెస్ ప్రభుత్వం, మన నియోజకవర్గ అభివృద్ధి కి నాకు సహకరించి ందని అన్నారు. ఎందుకంటే నేను అధిష్టానంతో మన జడ్చర్ల అభివృద్ధి కోసం, మన నియోజకవర్గ ప్రజలకు అవసరమైన రోడ్లు, విద్యార్థులకు అవసరమైన పాఠశాలలు, ఐటి కాలేజీ వంటివి అడిగి తీసుకొస్తున్నానని అన్నారు. సంబంధిత మంత్రులతో పట్టుబట్టి మన నియోజకవర్గానికి కావలసిన పనులు తేస్తున్నానని అన్నారు. కానీ గత ప్రభుత్వ ఎమ్మెల్యే రియాల్టర్ల కోసం వారి వెంచర్ లలో ప్లాట్లు అమ్ముడు పోవడానికి, రోడ్లు వేయించి రియల్ దందాలు చేశాడు. కానీ ప్రజల అవసరాలకు అవసరమైన పనులు మాత్రం చేయలేదని విమర్శలు కురిపించాడు. కార్యక్రమంలో తహశీల్దార్ రాధాకృష్ణ, ఎంపీడీఓ, ఎంపీ ఓ వెంకట్ రములు, పంచాయతీ కార్యదర్శి, ఏఎంసీ వైస్ చైర్మన్ శేఖర్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు చిన్న శ్రీశైలం, చిన్న, భరత్ రెడ్డి, ఆశోక్,గోవర్ధన్ రెడ్డి, గణేష్, నారాయణ, వెంకట్, తదితరులు పాల్గొన్నారు.

